నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
03 మే
2024
12 పేజీలు
గుంటూరు పల్నాడు



తెనాలిలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో గురువారం జయహో బిసి కార్యక్రమం జరిగింది. తెనాలి నియోజకవర్గ నాయకులతోపాటు గ్రామ మండల స్థాయి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీలను గాని, రజకులను గాని ప్రారంభం నుంచి ప్రోత్సహించింది టిడిపినేనని, నేడు టిడిపి తో కలిసిన జనసేనకు కూడా తాము అండగా ఉంటామని బీసీ నాయకులు తెలిపారు.

# బీసీలకు అండగా ఉంటాం

» తెనాలిలో జరిగిన బీసీ సమావేశం
» పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తమలో ఒకరైన రజకుల జీవనోపాధి కోసం చెరువులు పూడికలు తీసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అంటున్నారు. అయితే నేటి సాంకేతిక విధానాన్ని ఉపయోగించి జీవన ఉపాధి ఉపయోగపడేలా మిషనరీ అందించి సహకరించాలి అని కోరారు.

**పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ** నందమూరి తారక రామారావు గారూ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు ఎన్ని సార్లు ఎలక్షన్లు వచ్చినా, ఎన్ని పార్టీలు వచ్చినా బీసీలు, రజకులు అందరూ టిడిపికి అండగా ఉన్నారు. శుభ్రంగా ఉండి, ఇస్త్రీ చేసిన దుస్తులు వేసుకోవడం అంటే నాకు ఇష్టం. కానీ అమెరికాలో అంత శుభ్రంగా ఐరన్ చేసి ఇచ్చే వ్యక్తులు లేరు. ఇప్పుడు అదే విషయాన్ని కొందరు సోదరులు మిషనరీ ఉపయోగించి పనిచేయాలన్న ఆలోచనలను నాకు చెప్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఒక వ్యక్తికి తన పనిపై శ్రద్ధ, భక్తి ఉన్నప్పుడే కొత్తదనంతో కూడిన ఆలోచనలు వస్తాయి. జగన్ తన పాలనలో ఐదుగురు డిప్యూటీ సీఎంలు, మంత్రులను ప్రకటించారు. కానీ ఆ పదవుల్లో ఉన్న ఏ ఒక్క నాయకుడు వల్ల అయినా ప్రజలకు ఉపయోగం జరిగిందా? ఆ నాయకులు జగన్ దగ్గరికి వెళ్తే కూర్చోడానికి కనీసం కుర్చీ కూడా ఉండదు. ఎవరికి కుర్చీ వేయాలో, వేయకూడదు అనేది జగన్ తన కనుసైగల ద్వారా నిర్ణయిస్తారట! వైసీపీలో అయోధ్య రామిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి వంటి వారిని తప్ప చెప్పుకోదగ్గ ఒక్క బీసీ నాయకుడిని కూడా ఆ పార్టీ తయారు చేయలేకపోయింది. తల్లిదండ్రులు ఒక వృత్తిలో ఉన్నంత మాత్రాన తరతరాలు అదే వృత్తిని అనుసరించాలని ఏమీ లేదు. ప్రతి ఒక్కరికి విద్య అనేది చైతన్యవంతులను చేయగల సాధనంగా ఉంటుంది. నేను కూడా చదువుకోగలిగాను కాబట్టే ఈ స్థాయికి చేరుకోగలిగాను. చంద్రబాబు గారి హయాంలో

మిగతా 2లో

# కూటమికే మాదిగల మద్దతు

## మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంపీ లావు, మందకృష్ణ మాది



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గురువారం క్రోసూరు, నరసరావుపేట, దాచేపల్లి, వినుకొండలలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశంలో మందకృష్ణ మాదిగ తో కలిసి ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు , అయా నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న కూటమికే మాదిగలు తమ మద్దతుని తెలియజేశారు. ఎస్సీ లను పట్టించుకోకుండా, ఎస్సీ వర్గీకరణకు ఏమాత్రం మద్దతు ఇవ్వని వైసీపీకి, జగన్మోహన్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో తమ ఆదరణ ఉండదని, వైసీపీని ఓడించడమే సందేశంగా జనంలోకి వెళ్తామని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

మిగతా 2లో

# మామూళ్ల మత్తు.. నిబంధనలు చిత్తు

## నీకెంత..? నాకెంత..?

### మాఫియాతో నిత్యం మంతనాలు
### పోలీస్ శాఖ తీరుపై విమర్శలు



**తుళ్లూరు, మేజర్ న్యూస్:** రాజధానిలో ఇసుక,మట్టి,రేషన్ బియ్యం మాఫియా దందా యథేచ్ఛగా సాగుతోంది.రహదారులు,భవనాల నిర్మాణం కోసం కొన్ని నిర్మాణ సంస్థలు నిల్వ ఉంచిన ఇసుక,మట్టి మాయమై పోతున్నాయి.ఏకంగా రోడ్లను సైతం తవ్వి గ్రావెల్,కంకరను తరలిస్తున్నారు.ఇంత జరుగుతున్నా పోలీసులు కిమ్మనకుండా ఉండడం విమర్శలకు తావిస్తోంది.రాజధానిలో అక్రమార్కులకు పోలీసులు ఊతం ఇస్తున్నారని,పోలీసులకు

మిగతా 2లో



# కష్టపడి పైకి వచ్చాం బ్రదర్!

.. 2లో

# నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న జగన్ రెడ్డి - గల్లా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రతి ఏడాది డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ ఊసే లేకుండా నిరు ద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి

మిగతా 2లో

## కాపులు ఐక్యతగా పనిచేయాలి



తుళ్లూరు మేజర్ న్యూస్ : కాపులందరూ ఐక్యతగా పనిచేస్తే ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మోగిస్తారని కాపునాడు తాడికొండ నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి రంగారావు పేర్కొన్నారు. గురువారం తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామంలో కాపు సోదరులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ జనసేన బిజెపి తెలుగుదేశం కూటమి గుంటూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మరియు ఎన్డీఏ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాపు సోదరులు కోరారు ఈ కార్యక్రమంలో తాటికొండ మండల కాపునాడు అధ్యక్షులు బాదినేని వెంకటరావు, కొర్రపాడు కాపు సోదరులు మోకరాల బాలకృష్ణ , చింత వెంకటేశ్వరావు, పెద్దనపుడి రామకృష్ణ , వెంకటేశ్వరావు , పాశం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి బలపరిచిన తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్లను భారీ మెజారిటీతో గెలిపించాలని, తాడికొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంఛార్జి పల్లెపోగు రాజారావు అన్నారు. గురువారం తుళ్ళూరులో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. మాదిగ జాతి అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని ప్రదర్శించే విధంగా ప్రతి ఒక్కరు ఓటుహక్కువినియోగించుకోవాలని చెప్పారు. కూటమితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధిలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కార్పొరేషన్లనూ నిర్వీర్యం చేసిందని, సబ్ప్లాన్ నిధుల్లో రూ. 25 వేల కోట్లు వేరే పథకాలకు మళ్లించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తుళ్ళూరు మండలం ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నూతక్కి బాలరాజు, ఎంఎస్పీ తుళ్ళూరు మండల అధ్యక్షుడు వేల్పుల కిరణ్, చెరుకూరి సన్నీ, ప్రత్తిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థి ప్రచారం



తాడికొండ మేజర్ న్యూస్ : తుళ్లూరు మండలం వెంకట పాలెం గ్రామం నుండి ఇండియా కూటమి అభ్యర్థి మంచాల సుశీల్ రాజా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రమైన తాడికొండ పాత సినిమా హాలు సెంటర్ వద్ద గురువారం సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. పది రోజులపాటు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన జరిగే విధంగా ప్రణాళికను సిద్ధం చేశారు. ప్రతిరోజు అవకాశం ఉన్న మేరా ఎక్కువ గ్రామాల్లో ప్రచారాన్ని కొనసాగిస్తారు. రంగం సిద్ధం చేశారు. కార్యక్రమంలో కూటమి అభ్యర్థి మంచాల సుశీల్ రాజా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ ,సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు ,పార్టీ నాయకులు గుర్రంకొండ సత్యానందం, ఖమ్మంపాడు దేవుని దయ ,రేపూడి శ్రీనివాసరావు ,సిపిఎం నాయకులు చింతల భాస్కరరావు, కనగాల పూర్ణచంద్రరావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## పార్టీకి ఓటు వేద్దాం సంక్షేమ పథకాలను నిలుపుకుందాం



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీకి ఓటు వేయడం ద్వారా సంక్షేమ పథకాలు తిరిగి అమలుపరచుకుంటామని పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు కోరారు. అంబటి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు మహిళా కౌన్సిలర్లు నాయకులతో కలిసి స్థానిక 16 వ వార్డు లో గురువారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రావాలంటే లను గెలిపిం చాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని, రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని వారు తెలి పారు. నారా చంద్రబాబు హయాంలో ఏ ఒక్క సంక్షేమ పథకం సక్రమంగా అమలు కాలేదని , బూటకపు మాటలతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని మీ ఓటు ద్వారా చంద్రబాబును ఇంటికి పంపాలని . వారు కోరారు విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసాయ కూలీలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. 2024 మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను కొనసాగించడంతోపాటు వాటి స్థాయిని మరింత పెంచే విధంగా రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. చేయగలిగింది మాత్రమే మేనిఫెస్టోలో ఏర్పాటు చేసి మేనిఫెస్టోను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం, గేరా కుమారి, అనిల కుమారి, షేక్ షర్మిల, కమలమ్మ, విజయబాబు, బోయిన నాగరాజు ఏఎంసీ చైర్మన్ ఆకులు వెంకటేశ్వరరావు , గోపి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీకి ఓటు వేద్దాం సంక్షేమ పథకాలను నిలుపుకుందాం



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీకి ఓటు వేయడం ద్వారా సంక్షేమ పథకాలు తిరిగి అమలుపరచుకుంటామని పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు కోరారు. అంబటి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు మహిళా కౌన్సిలర్లు నాయకులతో కలిసి స్థానిక 16 వ వార్డు లో గురువారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రావాలంటే లను గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని, రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని వారు తెలిపారు. నారా చంద్రబాబు హయాంలో ఏ ఒక్క సంక్షేమ పథకం సక్రమంగా అమలు కాలేదని , బూటకపు మాటలతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని మీ ఓటు ద్వారా చంద్రబాబును ఇంటికి పంపాలని. వారు కోరారు విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసాయ కూలీలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. 2024 మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను కొనసాగిం చడంతో పాటు వాటి స్థాయిని మరిం త పెంచే విధంగా రూపొందిం చడం జరిగిం దని వారు పేర్కొన్నారు. చేయగలిగి ంది మాత్రమే మేనిఫె స్టోలో ఏర్పాటు చేసి మేనిఫెస్టోను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం, గేరా కుమారి, అనిల కుమారి, షేక్ షర్మిల, కమలమ్మ, విజయబాబు, బోయిన నాగ రాజు ఏఎంసీ చైర్మన్ ఆకులు వెంకటేశ్వరరావు , గోపి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్ ను. గెలిపిద్దాం

గుంటూరు, మేజర్ న్యూస్ : నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కార్యాలయంలో నేడు మాదిగ మహాసేన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేలో మాదిగలందరు ఒక మంచి స్థాయిలో ఉన్నారంటే అది కేవలం జగన్మోహన్ రెడ్డి గారి వల్లే అని స్పష్టం చేశారు అదేవిధంగా విద్య వైద్యం అనేక రంగాలలో మెరుగైన పాలన చూపించారన్నారు అదేవిధంగా రాష్ట్రంలోనే ఎన్నడు లేని విధంగా మినిస్టర్ కోటలో మొట్టమొదటిసారిగా ఒక మాదిగ మహిళకు హెూం శాఖ ఇచ్చారు అదేవిధంగా మున్సిపల్ శాఖ విద్యా శాఖలో కూడా మాదిగలకు సముచిత స్థానం కల్పించారు అని చెప్పి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాదిగ మహాసేన గౌరవ అధ్యక్షులు మల్లవరపు రవిరాజా, పల్నాడు జిల్లా అధ్యక్షులు, రుద్రపోగు రమేష్, నరసరావుపేట టౌన్ అధ్యక్షులు భూదాల కళ్యాణ్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి అన్నారావు, చంటి, కిరణ్, కూచిపూడి గోపి , తిరుపతిరావు, వసంతరావు, రమేష్, పల్నాడు జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి యలమంద తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివారెడ్డి జన్మదిన వేడుకలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : వైసిపి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రాజధాని తుళ్లూరు మండలం వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నేతలు ఘనంగా నిర్వహించారు దొండపాడు గ్రామంలో గురువారం45వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వైసిపి పార్టీ శ్రేణులు బుర్ర వెంకట శివ రెడ్డి , జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని అదేవిధంగా మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ సీనియర్ నేతలు శృంగారపాటి సందీప్ ,టి రమణారెడ్డి, దొండపాడు గ్రామ వైసిపి అధ్యక్షుడు కొమ్మినేని దత్తు, బాలు, తుళ్లూరు గ్రామ వైసిపి అధ్యక్షుడు ఆలోకం సురేష్ అశోక్ తదితరులుఆయనకుఅభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు

# కష్టపడి పైకి వచ్చాం బ్రదర్!

- కష్టం విలువ తెలుసు
- కాబట్టే ప్రజల కష్టాలు తీర్చడానికి వచ్చాం
- కాస్త నవ్వుతూ ఉండండి, ఆరోగ్యానికి మంచిది.
- రాజకీయ ప్రత్యర్థులకు పెమ్మసాని చురకలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు కొల్లిపర మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా చెవులూరు, మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లో అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ గారితో కలిసి ప్రచారం నిర్వహించారు. పర్యటించిన ప్రతి గ్రామంలోనూ స్థానికులు పూల వర్షం కురిపిస్తూ ఇరువురు నాయకులను ఆహ్వానించారు. ప్రతి వీధిలోను మహిళలు హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం వల్లభాపురం కూడలిలో ప్రజలను ఉద్దేశించి పెమ్మసాని మాట్లాడారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మేము ఒకప్పుడు తినడానికి లేక ఇబ్బంది పడ్డామని కొందరు ఏదేదో చెప్తున్నారు. అవును, మేము అప్పటి మాకున్న హొటల్లో కష్టపడి పని చేసాం. ఆ కష్టమే మాకు ఇప్పటికీ అలవాటయింది. ఒకప్పుడు మా హొటల్లో సర్వర్ లేకపోతే ప్లేట్లు కూడా తీశాం బ్రదర్! అందులో చెప్పుకోడానికి ఏమాత్రం వెనకాడబోను, ధైర్యంగా చెప్పుకోగలం. మేము కష్టపడి పైకి వచ్చిన వాళ్లం. శత్రువు ఎదురొచ్చినా సరే నవ్వుతూ ఉండాలి, అప్పుడే ఆరోగ్యానికి మంచిది. సమాజాన్ని ముందుకు తీసుకెల్లేలా అభిమానం ఉండాలి. మన చుట్టూ ఉండే వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఆ అభిమానం ఉండాలి. నలుగురికి కీడు చేసేది, ఉన్న ఉద్యోగాలు పాడు చేసేది, రాజధాని ప్రాంతాన్ని నాశనం చేసే అభిమానం ఎవరికైనా మంచిది కాదు. ఒక కియా సంస్థను తీసుకురావడానికి చంద్రబాబు ఎంత కష్టపడ్డారో ప్రతి ఒక్కరికి తెలుసు. ఆ కియా సంస్థ ద్వారా కొన్ని వందల ఉద్యోగాలు ఇవ్వగలిగారు. అలా చంద్రబాబు ద్వారా ఏర్పడ్డ ఎన్నో సంస్థలు నేడు ఇబ్బందులు పాలయ్యే పరిస్థితికి వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చింది.

లి వైసీపీ హయాంలో మద్యం ధర అంత భారీ స్థాయికి చేరడానికి కారణాలేంటి? ద్రవ్యోల్బణంలో ఎంత మార్పు వచ్చినా ఒకేసారి రూ. 100–200లు మార్పు ఎందుకు వస్తుంది? జగన్ మళ్ళీ గెలిస్తే ఆ మద్యం ధర రూ.500 కు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఎన్నికల్లో ఆయన పెట్టే ఖర్చు మొత్తం ప్రజల నుంచే మళ్లీ వసూలు చేస్తారు. ఒకప్పుడు ఎన్నారైలు ఈ చుట్టు పక్కల స్థలాలు, పొలాలు కొనుక్కునేవారు. ఇవాళ ఏ ఒక్కరూ కొనుక్కునే పరిస్థితి లేదు, కనీసం తమ సొంత ప్రాంతమైన ఏపీకి రావాలన్న ఆసక్తి కూడా తగ్గిపోయింది. మనకే ఇక్కడ స్థలాలు కొనుక్కునే ఆసక్తి లేకపోతే, బయట నుంచి వచ్చే వ్యక్తులు ఎలా కొంటారు అనేది ఆలోచించాలి.

2014కు ముందు పరిస్థితులు తారు మారూ అయి ఒకసారి రాజధాని మారింది. ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, రాజధాని ఏర్పడ్డాక ఆ రాజధానిని మళ్లీ మళ్లీ ఎలా మారుస్తారు? అమరావతిని రాజధాని అని అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన జగన్, మళ్ళీ రాజధాని ఎలా మార్చాలని ప్రయత్నిస్తున్నారు? నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.ఒకప్పుడు కొల్లిపర మండలం తెనాలి నియోజకవర్గం లోని నెంబర్ వన్ గా ఉండేది. ప్రజలకు ప్రశాంతమైన జీవితం అందించాలని ప్రయత్నాలు చేశాం. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు జరిగిన నష్టాన్ని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రభుత్వం ఖర్చు పెట్టిన రూ. రూ. 100 లలో రూ. 4 లు మాత్రమే అభివృద్ధి కోసం ఖర్చు పెట్టారు. ఒక ట్యూబ్ లైట్ మార్చాలన్నా పంచాయతీల్లో నేడు నిధులు లేవు. సైడ్ కాలువల నిర్మాణానికి కూడా నిధులు లేని పరిస్థితిలో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. మన గురించి కాదు, మన బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించి ఈసారి ఓటేద్దాం. ఈ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్నది నేను, పెమ్మసాని కలిసి పక్కా ప్రణాళిక ద్వారా మీ ముందుకు వస్తాం.

## కూటమికే మాదిగల మద్దతు

**మొదటిపేజి తరువాయి**

మాదిగలు నినదించారు. ఈసారి కూటమికే మద్దతుని తెలిపాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మాదిగల భవిష్యత్ తరాల బాగు కోసమే కూటమికి ఈ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు అని మందకృష్ణ మాదిగ గారు తెలిపారు.

**ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ.–** బిజెపితో పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని అన్నారు– ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రతి ఏటా కేటాయించి వారిపైనే పూర్తిగా ఖర్చు చేస్తామని అన్నారు. – అంబేద్కర్ స్టడీ సర్కిల్ను పునః ప్రారంభిస్తామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందేలా చూస్తామన్నారు.– బ్యాక్లాగ్ నియామకాలు జరిగేలా చూస్తామన్నారు. – ఆదర్శ గ్రామ యోజన ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన చేస్తామన్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని దళితులకు మరింత సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు.– దళితులకు లబ్ధి చేకూరేలా మా ప్రతి అడుగు ఉంటుందని వెల్లడించారు.

## Format C-1

**Name and address of candidate:BollaBrahmanaidu, S/o Hanumaiah**aged 68 years, resident of Door No. 3-29-1, Velpuru village, Savalyapuram Mandal, Palnadu district, A.P.,

**Name of political party:YuvajanaSramikaRythu Congress Party**

**Name of Election : General Assembly Election for A.P.State**

***Name of Constituency: 99- Vinukonda Assembly Constituency**

I, BollaBrahmanaidu, a candidate for theabovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Addl. Judicial 1st class Magistrate Court: Tuni | C.C.No: 382/2015 | Charge Sheet filed and it is under trial | U/S 6 and Rule 4 (1) and 6, Sec 6 Rule 3(1) (a), Sec 112, Rule 103, R/W Sec 2(1) and sec 92 of Factories Act 1948 This case is filed against the accused carrying on the manufacturing processes in the factory without obtaining valid license from the inspector of factories kakinada1 and the premises is taken into use by carrying on the manufacturing processes without obtaining plans, permission in writing approving the plans |
| 2. | Principal Junior Civil Judge Court Gudiwada | C.C.No: 511/2014 | Charge Sheet filed and it is under trial | U/s 21 (i) (iv)(b) 31 and 56, 41 and rule 61E, and sec 83 and rule 87 and sec 92of Factories Act 1948. This case is filed against the accused failed weld mesh guard to the v belt drive of IBT, separator and failed to get the examination of NH3 receiver tested by a competent person and produce certificate and failed to provide NH3 canister mask and self-contained breathing apparatus to the NH3 compressor operator and failed to maintain leave with wages to all the workers |
| 3. | Judicial First Class Magistrate Vinukonda | Cr. No. 65/2024 | Crime Stage | U/S 188 and 504 of I.P.C. This case is filed against the accused basing on the News clipping in Eenadu daily newspaper - content against Modal Code of Conduct |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court& date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed | | Maximum Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | Judicial 1st Class Magistrate, Prathipadu | In STC 5/2015 | Sec.6, R.4(1) and (6), R.3(1)(a), Sec.112 and R.103, R/w Sec.2(1) punishable U/s. 92 of Factories Act. | Sentenced to pay fine of Rs. 5,000/- on 18.12.2020 and it is paid |

## నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న జగన్ రెడ్డి - గళ్ళా మాధవి

**మొదటిపేజి తరువాయి**

గళ్ళ మాధవి ఆరోపించారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు చేరుకున్న నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు గళ్ళా మాధవి పార్టీ నేతలతో కలిసి స్వాగతం పలికారు. అనంతరం నల్లచెరువు 20వ డివిజన్ లో నిరుద్యోగులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతు న్న అవినీతి, అక్రమాలు, దందాలు, భూకబ్జాలు, అరాచక పాలనను ప్రజలకు వివరించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, విద్యార్థులు ఆనం దంతో, యువకులు ఉద్యోగాల్లో ఉండాలంటే కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు మొదటి సంతకం మెగా డిఎస్సి పైనే పెట్టటాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. డివిజన్ అధ్యక్షుడు షేక్ రబ్బానీ,రావిపాటి సాయి కృష్ణ, మొహమ్మద్ రఫీ, సయ్యద్ ఆదం సా, కరిమున్, హామది,నల్లమేకల గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు సిద్ధార్థ గార్డెన్స్ లో చార్టెడ్ అకౌంట్స్ ఇంజనీర్స్ తో జరిగిన ఆత్మీయ సమావేశం అనంతరం 45వ డివిజన్ ముత్యాల రెడ్డి నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గళ్ళ మాధవి. వడ్లమూడి వెంకటేశ్వరావు, దామంచర్ల శ్రీనివాస్,బెజవాడ కృష్ణ రెడ్డి,షేక్ రఫీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అండగా ఉంటాం...

**మొదటిపేజి తరువాయి**

రాజధాని ప్రాంతంలో మూడు అద్భుతమైన యూనివర్సిటీలు తీసుకొచ్చారు. చక్కని భవనాలు, సౌకర్యాలు, విద్యను బోధించే ఫ్యాకల్టీని అందించండి, యూనివర్సిటీకి కావలసిన సకల సౌకర్యాలు తాము అందిస్తామని బాబు గారు హామీ ఇచ్చిన తర్వాతే యూనివర్సిటీలు రాజధానికి వచ్చాయి. మరి ఐదేళ్లు గడుస్తున్నా సరే జగన్ సీఎం గా ఉండి కూడా కొత్త యూనివర్సిటీలు, పరిశ్రమలు తేలేకపోయారు. కనీసం ఉన్న సంస్థలు ఉన్నత స్థితికి చేరుకోగలిగేలా సౌకర్యాలు కల్పించలేకపోయారు. ఇలాంటి విచ్ఛిన్న రాజకీయాల చేసే జగన్ లాంటి నాయకులు ఉన్నప్పుడు ప్రశ్నించడానికి, నిలదీయడానికి ఒక పెమ్మసాని, పవన్ కళ్యాణ్, చంద్రబాబు మనోహర్ వంటి నాయకులు వస్తూనే ఉంటారు. నాదెండ్ల మనోహర్: నారా చంద్రబాబునాయుడు గారు కానీ అంతకుముందు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఇతర నాయకులు కానీ తీసుకున్న నిర్ణయాలు ప్రజల మేలు కోసం తీసుకున్నవే. ప్రజల జీవన విధానంలో, ఆర్థిక విధానంలో మార్పు తీసుకురావడానికి చేసిన నిర్ణయాలు. బలహీనవర్గాల కోసం పోరాడిన నాయకులు ఎందరో తెనాలిలో ఉన్నారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు ఇచ్చే ఇతర నాయకుల్లా కాకుండా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి సమిష్టిగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజలకు ఉపయోగపడేలా ఎన్నో కార్యక్రమాలను తీసుకురాబోతున్నారు. టిడిపి హయాంలో ఉండగా బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పాటుపడింది కానీ, జగన్ ప్రభుత్వం కులాలవారీగా కార్పొరేషన్ లు విడగొట్టి కులాల మధ్యన చిచ్చులు పెట్టే ప్రయత్నం చేసింది.

## మామూళ్ల మత్తు..నిబంధనలు చిత్తు

**మొదటిపేజి తరువాయి**

తెలియకుండా ఏమీ జరగదని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. పోలీసు శాఖలో కొంతమంది అధికారులు,సిబ్బంది తీరు విమర్శలకు బలం చేకూర్చుతోంది. అక్రమార్కులు, అధికార పార్టీకి చెందిన కొంతమందితో నిత్యం మంతనాలు, చెట్టాపట్టాలేసుకుని తిరగడం అనుమానాలకు తావిస్తోంది. ఇసుక, మట్టి, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంతో లక్షలు గడిస్తున్న అక్రమార్కులతో లాలూచీ పడి 'నీ కెంత..? నాకెంత..? అంటూ సొమ్ము చేసుకుంటున్నారని చెప్పుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన రెవెన్యూ, మైనింగ్,పోలీసు అధికారులు పట్టీ పట్టపట్టనట్లు వ్యవహరించడం వల్లే అక్రమార్కులకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్న మాటలు వినబడుతున్నాయి.ప్రధానంగా పోలీసు శాఖ ఉదాశీనత కారణంగా ఇసుక,మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో పోలీసులు అక్రమార్కులకు సహకరిస్తున్నారని,ఫిర్యాదులు లేకపోవడాన్ని సాకుగా చూపి మిన్నకుండిపోతున్నారని చెప్పుకుంటున్నారు. మండలంలోని ఇసుక రీచ్ లు నిషేధిత జాబితాలో ఉన్నాయి. నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారంటూ గతంలోనే గ్రీన్ ట్రిబ్యునల్ రూ 100కోట్లు జరిమానా విధించింది. అయినప్పటికీ ఇసుక మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోంది.రాయపూడి ఇసుక రేవులోకి వెళ్ళేందుకు ఏకంగా రోడ్డు నిర్మించి భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు.తవ్విన ఇసుకను భారీ వాహనాలలో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది డంప్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు.రాయపూడి ఇసుక రేవులో తవ్వకాలకు అనుమతి లేకపోయినా జీసీకేసీ సంస్థ భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతోంది.టన్ను రూ 550లు గా జీసీకేసీ సంస్థ పేరుతో బిల్లు రాస్తున్నారు.ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతోనే ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్పటి తహశీల్దార్ కల్యాణి ఇసుక రేవు వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. అనుమతులు విషయమై పై అధికారులను సంప్రదించగా' ఇసుక తవ్వకాలకు ఎవరికీ అనుమతులు లేవని' చెప్పినట్లు తహశీల్దార్ స్పష్టం చేశారు. అయినా ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి.ఇటీవల టిడిపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్,కార్యకర్తలు ఇసుక రేవు వద్ద,స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు.అయినా తగ్గేదెలా.. అన్న చందంగా నిరాటంకంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి.ఉద్దండ రాయునిపాలెం లో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి అండతో లారీలు,ట్రాక్టర్ లలో ఇసుక తరలింపు జరుగుతోంది.పోలీస్ స్టేషన్ ముందు నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా పోలీసు అధికారులు మిన్నకుండిపోతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మట్టి, రేషన్ మాఫియా కూడా తామేమి తక్కువ కాదన్నట్లు అక్రమాలకు తెగబడుతున్నా నిలువరించే నాధుడే లేడని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు.ఇసుక,మట్టి,రేషన్ మాఫియా అక్రమాల సంగతి పోలీసులకు తెలిసినా ఎందుకు నియంత్రణ చేయలేక పోతున్నారని ప్రశ్నిస్తున్నారు.పెద్ద మొత్తంలో ముడుపులు అందడమే కారణమని,ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాజధాని ప్రాంతంలో ఇసుక, మట్టి, రేషన్ మాఫియా అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# జనరల్ సైన్స్

1. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?
   1. ప్రపంచ అటవీ విస్తీర్ణంలో మన దేశం యొక్క అటవీ విస్తీర్ణం 1.75%
   2. తలసరి అటవీ విస్తీర్ణం 0.024 హెక్టర్లు మాత్రమే
   3. ఇండియన్ స్టేట్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021 ను 2022 జనవరి 12 న విడుదల చేయడం జరిగింది
   1. 1 మాత్రమే 2. 2 మాత్రమే 3. 3 మాత్రమే 4. ఏదికాదు

2. పరిపాలన సౌలభ్యం కోసం అడవులను మూడు రకాలుగా వర్గీకరించడం జరిగింది. ఇందులో కేటాయించిన ఫారెస్ట్ కు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?
   1. ఈశాన్య రాష్ట్రాలు, గుజరాత్ లోని కొంత ప్రాంతం ఎక్కువ శాతం ఈ అడవులు కలవు.
   2. చెట్లు నరకడానికి, పశువులు సంచరించడానికి ఏమాత్రం ఆటంకం ఉండదు.
   3. ఈ అడవులు ప్రభుత్వ పరిరక్షణలో ఉంటాయి.
   4. ఈ అడవులు 29 శాతం వరకు విస్తరించి ఉంటాయి.
   1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే 3. 1,4 మాత్రమే 4. పైవన్నీ సరికానివి

3. సామాజిక అడవులను ఏ ప్రణాళిక కాలంలో ప్రారంభించడం జరిగింది?
   1. నాలుగో పంచవర్ష ప్రణాళిక కాలం
   2. ఐదవ పంచవర్ష ప్రణాళిక కాలం
   3. ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలం
   4. ఏడవ పంచవర్ష ప్రణాళిక కాలం

4. 1988 నూతన జాతీయ అటవీ విధానం ఆధారంగా పీఠభూమి ప్రాంతాలలో ఎంత శాతం అడవులు ఉండాలి?
   1. 66% 2. 29% 3. 20% 4. 46%

5. కునో నేషనల్ పార్క్ లో ప్రవేశపెట్టిన చిరుతలను పర్యవేక్షించడానికి జాతీయ అంతర్జాతీయ నిపుణుల స్టీరింగ్ కమిటీని ఏ తేదీ నియమించడం జరిగింది?
   1. మే 11 2023 2. మార్చి 11 2023 3. మే 25 2023 4. మార్చి 25 2023

6. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
   1. ప్రాజెక్ట్ క్రొకోడైల్–1975
   2. ప్రాజెక్టు డాల్ఫిన్ –1997
   3. ప్రాజెక్టు గొడవాన్ –2018
   4. ఏదికాదు

7. ప్రాజెక్టు మంచు చిరుతను భారత ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?
   1. 2009 జనవరి 20
   2. 2010 జూన్ 5
   3. 2011 జులై 12
   4. 2012 అక్టోబర్ 29

8. ప్రాజెక్ట్ రైనో కు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?
   1. 1987 లో అస్సాంలో ప్రాజెక్ట్ రైనో పరిరక్షణ పథకాన్ని ప్రారంభించారు
   2. ప్రపంచవ్యాప్తంగా ఒంటి కొమ్ము ఖడ్గ మృగాలు 3,300 వరకు కలవు
   3. ప్రపంచ ఖడ్గమృగాల దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 22న నిర్వహిస్తారు
   1. 1 మాత్రమే 2. 2 మాత్రమే 3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైన్వి

9. రాబందు యొక్క శాస్త్రీయ నామం?
   1. హిమాలయన్ గ్రిఫిన్
   2. జిప్స్ బెంగాలీన్సిస్
   3. రెడ్ హెడెడ్
   4. ఈజిప్షియన్ రాబందు



ప్రపంచ ఖడ్గమృగాల దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?

10. భారతదేశపు టైగర్ క్యాపిటల్ అని ఏ ప్రాంతాన్ని పేర్కొంటారు?
   1. నాగపూర్ 2. మధ్య ప్రదేశ్ 3. మహారాష్ట్ర 4. మణిపూర్

11. ప్రాజెక్టు టైగర్ స్వర్ణోత్సవాలను 2023 ఏప్రిల్ 9 న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది?
   1. కేరళ 2. తమిళనాడు 3. కర్ణాటక 4. ఆంధ్రప్రదేశ్

12. వన్యప్రాణుల రక్షణ చట్టం 1972 లోని – ఏ సెక్షన్ ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు పులులు సంరక్షణ ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుంది?
   1. సెక్షన్ –22 2. సెక్షన్ 38 3. సెక్షన్ 66 4. సెక్షన్ 12

13. క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
   1. అటవీ ప్రాంత పరిరక్షణ చట్టం –1980
   2. వాయు కాలుష్య నియంత్రణ, నివారణ చట్టం–1981
   3. పర్యావరణ పరిరక్షణ చట్టం –1986
   4. వన్యప్రాణి పరిరక్షణ సవరణ చట్టం –1990

14. 1985 సంవత్సరం నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని జన్యు బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది?
   1. 43 2. 45 3. 40 4. 39

15. IUCN అంచనా ప్రకారం ప్రపంచంలోని నాళిక కణజాలయుత జాతులలో ఎంత శాతం జాతులు ప్రమాద స్థితిలో ఉన్నాయని పేర్కొంది?
   1. 10% 2. 15% 3. 20% 4. 25%

16. పర్యావరణ హక్కుల పరిరక్షణ కోసం మొదటిసారిగా స్టాక్ హోమ్ లో ఐక్యరాజ్యసమితి సదస్సును నిర్వహించిన సంవత్సరం?
   **1. 1972 2. 1992 3. 1997 4. 1999**

17. అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ కలదు?
   1. మెక్సికో 2. ఫిలిపైన్స్ 3. హైదరాబాద్ 4. జెనివా

18. క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?
   1. ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమాన్ని మొదటిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది
   2. తొమ్మిది రక్షిత ప్రాంతాలలో 18,000 చ. కిమీ. విస్తీర్ణంలో ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమం ప్రారంభించారు
   3. దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4% టైగర్ రిజర్వ్ ప్రాంతం కలదు
   4. పైవన్నీ సరైనవి

19. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
   1. గ్లోబల్ టైగర్ ఫోరమ్ –1993
   2. గ్లోబల్ టైగర్ ఇన్షియేటివ్ –2008
   3. గ్లోబల్ టైగర్ రికవరీ ప్రోగ్రాం –2010
   4. ఏదికాదు

20. 2016లో భారతదేశ జీవవైవిధ్య పురస్కారం అందుకున్న పక్కే పులుల సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రంలో కలదు?
   1. అరుణాచల్ ప్రదేశ్ 2. మధ్యప్రదేశ్ 3. ఉత్తరప్రదేశ్ 4. గుజరాత్

21. ప్రాజెక్ట్ ఎలిఫెంట్ అనే కార్యక్రమాన్ని ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రారంభించడం జరిగింది?
   1. 7 వ పంచవర్ష ప్రణాళిక కాలం
   2. 8 వ పంచవర్ష ప్రణాళిక కాలం
   3. 9 వ పంచవర్ష ప్రణాళిక కాలం
   4. 10 వ పంచవర్ష ప్రణాళిక కాలం

22. ఆలివ్ రిడ్లీ తాబేలు ను రక్షించడానికి చేపట్టిన ఆపరేషన్ ఒలివియా అని కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో నిర్వహించారు?
   1. 1987 2. 1980 3. 1990 4. 1984

23. ప్రపంచ ఖడ్గమృగాల దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?
   1. సెప్టెంబర్ 22 2. అక్టోబర్ 22 3. జూన్ 22 4. మే 22

24. ప్రపంచ అటవీ దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?
   1. మార్చి 21 2. సెప్టెంబర్ 16 3. జూన్ 5 4. జులై 14

25. రిజర్వ్ ఫారెస్ట్ కి సంబంధించి క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?
   1. ప్రజలు ప్రవేశించడం నిషేధం
   2. పశువులు సంచరించడం నిషేధం
   3. కలప కోసం చెట్లను నరకడం నిషేధం
   4. ప్రభుత్వ పరిరక్షణలో ఉంటుంది
   1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే 3. 3,4 మాత్రమే 4. పైవన్నీ సరైన్వి

26. CPCB ప్రకారం అత్యధికంగా ఘన వ్యర్ధ పదార్థాలను ఉత్పత్తి చేసే నగరాలు?
   1. ఢిల్లీ, ముంబై 2. చెన్నై, హైదరాబాద్ 3. బెంగుళూరు, చెన్నై 4. ఢిల్లీ,ఇండోర్
   1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే 3. 3,4 మాత్రమే 4. 1,4 మాత్రమే

27. 2021 ఇండియన్ స్టేట్ ఫారెస్ట్ సర్వే రిపోర్ట్ ప్రకారం అత్యల్ప అటవీస్తీర్ణం కలిగిన రాష్ట్రాలు?
   1. హర్యానా, పంజాబ్, గోవా, సిక్కిం
   2. హర్యానా, గోవా, ఒడిశా, మధ్య ప్రదేశ్
   3. గోవా, పంజాబ్, ఒడిశా, కేరళ
   4. పంజాబ్, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, గోవా

28. సామాజిక అడవులు అనేటువంటి కార్యక్రమాన్ని 1980–82 లో ఎన్ని జిల్లాల్లో అమలు చేయడం జరిగింది?
   1. 101 2. 108 3. 157 4. 95

29. బ్రిటిష్ వారు తొలిసారిగా అటవీ విధానాన్ని ఎప్పుడు ప్రకటించారు?
   1. 1890 2. 1894 3. 1897 4. 1879

30. భారతదేశంలో మొదటి క్రొకోడైల్ బ్యాంకు ను ఎక్కడ ఏర్పాటు చేయడం జరిగింది?
   1. బెంగుళూరు 2. ఒడిశా 3. చెన్నై 4. ఉత్తర్ ప్రదేశ్

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)1 | 3)3 | 4)1 | 5)3 | 6)4 |
| 7)1 | 8)4 | 9)2 | 10)1 | 11)3 | 12)2 |
| 13)4 | 14)1 | 15)1 | 16)1 | 17)2 | 18)4 |
| 19)4 | 20)1 | 21)2 | 22)2 | 23)1 | 24)1 |
| 25)4 | 26)1 | 27)1 | 28)1 | | |
| 29)2 | 30)3 | | | | |

యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్(suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued fom last week...)

**14.——— Punjab is ——— fertile state**
a) a b) an c) the
d) No article is needed

**15.We will go on holiday in —— summer**
a) a b) an c) the
d) No article is needed

**16. I can play ——— Chess.**
a) a b) an c) the
d) No article is needed

**17.Each boy should participate in ——— games**
a) a b) an c) the
d) No article is needed

**18.Raja Raj Chola is one of ——— greatest Chola Kings.**
a) a b) an c) the
d) No article is needed

**19.They all are going to ——— hospital to meet their mother.**
a) a b) an c) the
d) No article is needed

**20.I was born on ——— Wednesday**
a) a b) an c) the
d) No article is needed

**21.My father came to ——— college to enquire about my performance**
a) a b) an c) the
d) No article is needed

**22.Telugu is called——Italian of —— East**
a) a b) an c) the
d) No article is needed

**23.——— man who is in blue pyjamas is my uncle**
a) a b) an c) the
d) No article is needed

**24.I told him ——— thousand times not to repeat —— mistake**
a) a, the b) a, an
c) the, a
d) No article is needed

**25.——— apples are good for health**
a) a b) an c) the
d) No article is needed

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 14. a | 15. a | 16. d | 17. c | 18. c |
| 19. c | 20. a | 21. c | 22. c | 23. c |
| 24. a | 25. d | | | |


**EXERCISE-4**

**01.Many freedom fighters used English to fight —— English**
a) a b) an c) the
d) No article is needed

**02.They knocked from ——— door to door**
a) a b) an c) the
d) No article is needed

**03.He feels as if he were —— Kalidasa**
a) a b) an c) the
d) No article is needed

**04.Did you read —— book ?**
a) a b) an c) the




## Articles

d) No article is needed

**05.Rohit is ——— IAS officer**
a) a b) an c) the
d) No article is needed

**06.Shakespeare is ——— greatest dramatic in English**
a) a b) an c) the
d) No article is needed

**07.—— more you talk —— less I understand**
a) a b) an
c) the
d) No article is needed, No article is needed

**08.——— French are fashionable**
a) a b) an
c) the d) No article is needed

**09.They sell oil at rupees 60 —— litre**
a) a b) an
c) the
d) No article is needed

**10.——— Japanese are very intelligent. They speak Japanese**
a) a b) an
c) the
d) No article is needed

**11.I met ——— one-eyed man on the road**
a) a b) an
c) the
d) No article is needed

**12.Mukhul was in ———— hurry**
a) a b) an
c) the
d) No article is needed

**13.Please bring me ——— sugar**
a) a b) an
c) the
d) No article is needed

**14.——— breakfast is my first meal of the day.**
a) a b) an
c) the
d) No article is needed

**15.He plays ——— guitar**
a) the b) an c) a
d) No article is needed

**16.The Poet and —— novelist were dead**
a) a b) an
c) the d) no article

**17.This is —— only medicine for that**
a) a b) an
c) the d) no article

**18.—‘ Tribune’ is a popular daily in Punjab**
a) a b) an
c) the d) no article

**19.Kalidas is ——— Shakespeare of India**
a) a b) an
c) the d) no article

**20.He feels like —— Sachin !**
a) a b) an
c) the d) no article

**21.——— Rich should help ——— poor**
a) a, the b) an, a
c) the, the d) no article

**22.He reads —— Bible**
a) a b) an
c) the d) no article

**23.Do you read Vyasa’s ——— Mahabharata**
a) a b) an
c) the d) no article

**24.——— Nile is the longest river in Egypt**
a) a b) an
c) the d) no article

**25.Twelve inches make —— foot**
a) a b) an
c) the d) no article

**KEY**

| | | | | |
|---|---|---|---|---|
| 01. c | 02. d | 03. a | 04. c | 05. b |
| 06. c | 07. b | 08. c | 09. a | 10. c |
| 11. a | 12. a | 13. d | 14. d | 15. a |
| 16. c | 17. c | 18. c | 19. c | 20. a |
| 21. c | 22. c | 23. a | 24. c | 25. a |

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



**యూజీసీ నెట్ - 2024 (జూన్ సెషన్) నోటిఫికేషన్**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2024 పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైంది. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు గాను ఈ పరీక్షను జూన్ 18న నిర్వహిస్తారు. ఈసారి మొత్తం 83 సబ్జెక్టులకు ఓఎమ్మార్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తారు. గతంలో కంప్యూటర్ ఆధారిత పరిక్ష (సిబిటి) ఉండేది.

**దరఖాస్తు తేదీలు**

దరఖాస్తులు ఆన్‌లైన్ విధానంలో ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు స్వీకరిస్తారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://ugcnet.nta.nic.in వెబ్‌సైట్ చూడొచ్చు.

**అర్హత:** 55% మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఓబీసీ- ఎన్‌సీఎల్/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ థర్డ్ జెండర్ కేటగిరీ అభ్యర్థులకు 50% మార్కులు ఉండాలి.

**యూజీసీ నెట్ 2024 సబ్జెక్టులు:**

అడల్ట్ ఎడ్యుకేషన్, ఆంథ్రోపాలజీ, అరబ్ కల్చర్ అండ్ ఇస్లామిక్ స్టడీస్, అరబిక్, ఆర్కియాలజీ, అస్సామీ, బెంగాలీ, బోడో, బౌద్ధ, జైన, చైనీస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్, క్రిమినాలజీ, జాగ్రఫీ, ఎకనామిక్స్, ఇంగ్లిష్, హోం సైన్స్, హిస్టరీ, ఫోరెన్సిక్ సైన్స్, ఇండియన్ కల్చర్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, లింగ్విస్టిక్స్, మ్యూజిక్, సైకాలజీ, లా, తదితర సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహిస్తారు.మొత్తం సబ్జెక్టుల సంఖ్య: 83

**వయోపరిమితి:**

జేఆర్‌ఎఫ్‌కు 01.06.2024 నాటికి 30 ఏళ్లు మించకూడదు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు గరిష్ఠ వయోపరిమితి లేదు.

**దరఖాస్తు ఫీజు:** జనరల్/ అన్‌రిజర్వ్‌డ్‌కు రూ.1150 జనరల్- ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ- ఎన్‌సీఎల్ రూ.600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్‌కు రూ.325.

**పరీక్ష విధానం:**

ఓఎమ్మార్ ఆధారిత పరీక్ష విధానం ఉంటుంది. పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలు, 100 మార్కులు, పేపర్-2లో 100 ప్రశ్నలు.. 200 మార్కులు కేటాయించారు. పరీక్షకు 3 గంటల వ్యవధి ఉంటుంది.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**

హైదరాబాద్, సికింద్రాబాద్, జనగామ, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మేడ్చల్, నల్గొండ, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, అమరావతి, అనంతపురం, చిత్తూరు, ఏలూరు, కాకినాడ, కర్నూలు, మచిలీపట్నం, మంగళగిరి, గుంటూరు, నంద్యాల, నరసరావుపేట, నెల్లూరు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, సూరంపాలెం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం.

**దరఖాస్తు విధానం :**

ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు :**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభతేదీ: ఏప్రిల్ 20, 2024
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 10, 2024
పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదీ: మే 12, 2024
దరఖాస్తులకు సవరణ తేదీలు: మే 13 నుంచి 15 వరకు
పరీక్ష తేదీ: జూన్ 18, 2024

## ఏసీ కళాశాలలో ఈవీఎం కేంద్ర పరిశీలన



గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంకు సంబందించి ఈవిఎంల కమిషనింగ్ కేంద్రమైన ఏసి కాలేజిని కేంద్ర ఎన్నికల పరిశీలకులు ఎస్.పి.కార్తీక గురువారం రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఏసి కాలేజిలో ఈవిఎంల తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లో ర్యాండమైజేషన్ మేరకు ఈవిఎంలను, వివిప్యాట్ లు, సియుల ను ఆర్డర్ లో ఏర్పాటు చేయడం పరిశీలించారు. అనంతరం ఈవిఎం ల కమిషనింగ్ హాల్ పరిశీలించి కమిషనింగ్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది అందరూ ఎన్నికల విధుల గుర్తింపు కార్డ్ లు ధరించాలన్నారు. తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లు, అవసరమైన ఈవిఎంలు, కమిషనింగ్ కు తీసుకుంటున్న చర్యలు వివరించారు. పర్యటనలో ఏఆర్ఓ, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏసిపి మురళి, ఈ.ఈ. సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, డిఈఈ రమేష్ బాబు, ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఏపీలో మాదిగలు వైఎస్సార్ సీపీ వెనుకే




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మాదిగలందరి మద్దతు వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ అభ్యర్థి విడదల రజినీకే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అత్తోట జోసఫ్ కుమార్ తెలిపారు. గుంటూరు చంద్రమౌళి నగర్ సాయిబాబా రోడ్డులో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం మాదిగ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూడా గుంటూరు నగరంలోని మాదిగల్లో 70 శాతం మంది వైఎస్సార్ సీపీకే ఓటు వేశారని తెలిపారు. జగనన్న అధికారంలోకి వచ్చాక ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఏకంగా 95 శాతానికిపైగా మాదిగ సామాజికవర్గం వారు ప్రయోజనం పొందారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబు అలవి కాని హామీలు ఇస్తున్నారని, ఆయన కపట హామీలను ఎవరూ నమ్మడం లేదని వివరించారు. చంద్రబాబు సీఎం ఉండగా తాము మాదిగ కురుక్షేత్ర మహాసభ పెడితే తమపై కేసులు పెట్టారని, జగన్ సీఎం అయ్యాక ఆ కేసులు ఎత్తివేశారని వివరించారు. చంద్రబాబు మళ్లీ ఇప్పుడు ఎన్నికల ముందు వచ్చి మాదిగ సామాజిక వర్గీకరణ జిల్లాల వారీగా చేస్తానని చెప్పడం మరో మోసపు వాగ్దానమని వివరించారు. గతంలో పలుకుబడి ఉన్న వారికే పథకాలు అందేవని, జగనన్న ప్రభుత్వంలో కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు నేరుగా అందుతున్నాయని తెలిపారు. మంత్రి రజిని చిలకలూరిపేటలో ఎస్సీలకు మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారని గుర్తుచేశారు. ట్రక్కు డ్రైవర్, ఉపాధి హామీ కూలీకి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిన జగనన్న సమావేశంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుసులూరి జీవరత్నం మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో నేను పెద్ద మాదిగ అవుతా అని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మాదిగలను హీనంగా చూశారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన అతి సామాన్యులైన ఒక ట్రక్కు డ్రైవరుకు, ఒక ఉపాధి హామీ కూలీకి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిన ఘనత జగనన్నదేనని చెప్పారు. మాదిగ జాతిని చంద్రబాబుకు తాకట్టు పెట్టాలని మంద కృష్ణ మాదిగ చూస్తున్నారని ధ్వజమెత్తారు. వర్గీకరణ విషయం కోర్టులో ఉన్నందున, ఎవరెన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా నమ్మవద్దని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డికి మాదిగలంతా ఓట్లు వేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మంత్రి విడదల రజినిని కచ్చితంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె గెలిస్తే ఎస్సీలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. మన హక్కుల కోసం ఆమె కూడా పోరాడతారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ డొక్కా జార్జి, లీగల్ సెల్ నాయకుడు పచ్చల విజయానంద్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అచ్చిబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ లు గుంజర ప్రభు, దర్శనపు బెంజిమన్, మాదిగ నాయకులు కొమ్ము రవికుమార్, దర్శనపు రూబెన్, ఎస్సీ ఎల్ నాయకులు ముప్పాళ్ల జాన్‌బాబు, లూర్దురాజు, బుద్దుల స్వామి, చిలకా సురేష్, కంభంపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దృష్టిలో అభివృద్ధికి తావు లేదులి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెనాలిలోని చెంచుపేటలో నివసించి అపార్ట్మెంట్ వాసులతో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అసెంబ్లీ నియోజకవర్గ కోటమీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ: జగన్ పరిపాలనలో ఆంధ్ర రాష్ట్రంలో విచిత్ర స్థితి ఏర్పడింది. జగన్ దృష్టిలో రోడ్లకు, వంతెనలకు, తాగు నీళ్లకు ఓట్లు రావని నిర్ణయించుకున్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు అంటే తమకు సంబంధం లేదన్నట్టు ఈ వైసీపీ ప్రభుత్వం పని చేస్తుంది. కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. ఈ పరిస్థితిలో నేను అందరిలాగే అవి చేస్తాను, నిర్మిస్తానని హామీలు ఇవ్వకూడదు. కానీ ప్రస్తుత టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడ్డాక ప్రజల్లో నమ్మకం పెరిగింది. ఆర్థిక పరిస్థితులు ఊపొందుకుంటున్నాయి. నేను, మనోహర్ గారి నేతృత్వంలో ఖచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తాం. ఎన్నికలు వస్తుండగా ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ ను ఈ ప్రభుత్వం ఎందుకు తీసుకొచ్చిందో జగన్ కే తెలియాలి. సమస్యలు వారే సృష్టించి, పరిష్కారం అనే పేరుతో ప్రజల స్థలాలు, పొలాలపై పంచాయతీలు జరపడానికి ఈ యాక్ట్ ను ఉపయోగించబోతున్నారు. ఆ చట్టం కనుక అమల్లోకి వస్తే సజ్జల, ఆల్ల రామకృష్ణారెడ్డి, వై వి సుబ్బారెడ్డి లాంటివాళ్ళు న్యాయమూర్తులుగా తయారవుతారేమో! అందుకే ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ యాక్టును వ్యతిరేకించాలి. ఒకవైపు ఎన్నికల ప్రచారంలో తాను పక్కాలోకల్ అంటూ కిలాడి రోశయ్య ప్రకటించుకుంటున్నారు. మరోవైపు అమరావతి రాజధానిగా వద్దు అని, మూడు రాజధానులు కావాలని స్పష్టం చేస్తున్నారు. పక్కా లోకల్ అంటే స్థానికుల ప్రయోజనాలను కాపాడటం, వారి జీవితాలను మెరుగుపరిచేలా నిర్ణయాలు తీసుకోవాలి, అభివృద్ధి జరపాలి. కానీ కిలారు నిర్ణయాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. కిలారు రోశయ్య చేసిన అవినీతి వల్ల జగన్ ఏది చెప్తే అది చేయాల్సిన దుస్థితికి దిగజారారు. అదే నేను రోశయ్య స్థానంలో ఉండి ఉంటే నా రాజీనామా లేఖను ఆ పార్టీ నాయకుల మొహాన విసిరేసి వచ్చేవాడిని. అది అసలైన నాయకుడి పనితనం అంటే. చెడు ఉన్నప్పుడే మంచి విలువ తెలుస్తుందని తెలియజేయడానికి అన్నట్టు మాలాంటి వాళ్లు రాజకీయాల్లోకి రావడానికి తప్ప ఈ జగన్, ఆయన ప్రభుత్వం ఎందుకు పనికిరాదు. నేను, చంద్రబాబు , లోకేష్ గారు ఉన్నంతవరకు ఈ అమరావతిని అడుగు కూడా కదిలించలేరు. నేను పల్నాడు ప్రాంతంలో పుట్టిన వాడిని. ఈ బెదిరింపులు, బాంబులు చూస్తూనే పెరిగాను. నేను కేవలం అభివృద్ధి చేయాలన్న కాంక్షతో మాత్రమే నా సొంత గడ్డపై అడుగుపెట్టాను. గుంటూరు జిల్లా దాటి ఇతర దేశాలలో స్థిరపడ్డ ప్రవాస ఆంధ్రుల సహకారంతో ఇక్కడ అభివృద్ధి చేయించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాను. రాబోయే 30 ఏళ్లలో నావల్ల నా ప్రాంతానికి మంచే జరుగుతుందని హామీ ఇస్తున్నాను. నాదెండ్ల మనోహర్: తెనాలికి సంపూర్ణంగా రక్షిత మంచినీటి పథకం అందించాలని నేను ఎమ్మెల్యే గా ఉండగా విజయవాడ నుంచి పైప్ లైన్ లు వేసాం. రోజుకు 30 లక్షల లీటర్లు నీరు అందేలా అప్పట్లోనే ప్రణాళికలు రచించాం. కానీ నేడు రోజుకు 12 లక్షలు లీటర్లు కూడా అందడం లేదు. ఆ పైప్ లైన్ల ద్వారా సరైన సరఫరా అందడం లేదని తెనాలి ప్రజానీకం ఫిర్యాదులు చేస్తూనే ఉంది. అపార్ట్మెంట్ వాసులు నేడు ఒక విచిత్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. నేడు తెనాలి నుంచి విజయవాడ, గుంటూరుకు వెళ్లాలంటే ప్రయాణికుల, నడుములు విరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. రోడ్ల అభివృద్ధి అనే మాటలు విని 5 ఏళ్లు గడిచిపోయాయి. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా మాత్రమే టిడిపి, జనసేన, బిజెపి ఒప్పందం కుదుర్చుకున్నాయి తప్ప, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లాగా కొండలు తవ్వడానికో, పదవుల కోసమో కాదు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. విద్యావంతులైన మన బిడ్డలు ఇకనుంచి ఇతర ప్రాంతాలకు, దేశాలకు వెళ్లాల్సిన పనిలేదు. మన తెనాలిలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఇక్కడే నివసించే విధంగా చర్యలు తీసుకుందాం.

## మైనారిటీల అభ్యున్నతి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి పార్టీ ఆ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేస్తున్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో కనివిని ఎరుగని విధంగా నిన్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రోడ్ షో జరిగిందని ప్రజలంతా బాబు గారికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో మైనార్టీలకు మంచి జరిగిందంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోని గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైసీపీని తరిమేయటానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అయ్యా ఈరోజు ముఖ్యంగా అంబేద్కర్ నగర్ ప్రాంతంలో అభివృద్ధి అటుకెక్కిందని ప్రజలు కనీస సదుపాయాల లేక అవస్థలు దశాబ్దల పాటు ఎంతోమంది వారి సొంత నివాసాల్లో ఉంటున్న వాటికి పట్టాలు లేవని పేద మధ్యతరగతి వారు ఎక్కువగా ఉన్న ప్రాంతమని కచ్చితంగా కూటమి తెలుగుదేశం ప్రభుత్వం రాగానే వారందరికీ రిజిస్ట్రేషన్లు చేపించే బాధ్యత తీసుకుంటా మని తెలియ చేసారు ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు వేల్చూరి కిరణ్, చాట్ల విజయబాబు నం డూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కొల్లా శ్రీనివాసరావు, నల్లపనేని విజయ లక్ష్మి, కంపా ముత్తారావు, గడ్డం రోశయ్య,యం పరాల శ్రీనివాస రావు, పుట్టా దుర్గా ప్రసాద్, మాలకొండయ్య, ఈదర త్రినాథ్, పాకనాటి రమాదేవి, మేకల సామ్రాజ్యం, తాతినేని లక్ష్మి

# హెూమ్ ఓటింగ్ ని రహస్య విధానంలో చేపట్టాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 3వ తేదీ నుండి ప్రారంభమయ్యే హెూం ఓటింగ్ ని రహస్య ఓటింగ్ విధానంలో చేపట్టాలని, హెూం ఓటింగ్ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్ధులు లేదా వారి పోలింగ్ ఏజంట్లు కూడా ఉంటారని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్ పై ఏఆర్ఓలు, సెక్టార్ అధికారులు, హెూం ఓటింగ్ బృందాల సభ్యులకు, బిఎల్ఓలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ %డ% ఆర్ఓ మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత కీలకమని, ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా అమలు చేయనున్న హెూం ఓటింగ్ విధి, విధానాల పై విధులు కేటాయించబడిన వారంతా సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. హెూం ఓటింగ్ సమయంలో పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ రికార్డ్ చేయబడుతుందని, పోటీలో ఉన్న అభ్యర్ధులు లేదా వారి పోలింగ్ ఏజంట్లు కూడా ఉండవచ్చని తెలిపారు. కాని ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్దతిలో జరగాలని, ఓటు వేసే వారికి ప్రత్యేక కంపార్ట్మెంట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసు సిబ్బంది ఉంటారన్నారు. ఎన్నికల కమిషన్ నిబందనలను తుచ తప్పకుండా కఠినంగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. తూర్పు నియోజకవర్గంలోని హెూమ ఓటింగ్ కోసం 5 బృందాలను ఏర్పాటు చేశామమని, ఆయా బృందాలను పర్యవేక్షణకు ఏఆర్ఓ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మైక్రో అబ్జర్వర్ల టీంలను కూడా నియమించామని తెలిపారు. ఒక్కో బృందానికి రూట్ మ్యాప్ సిద్దం చేశామని, పోలింగ్ స్టేషన్ల వారిగా విధులు కేటాయించబడిన సిబ్బంది సంబందిత బిఎల్ఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని హెూం ఓటర్లకు ఓటింగ్ విధానం, ఏ రోజు ఓటు వేయాలి, అవసరమైన గుర్తింపు కార్డ్ లు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్గించాలన్నారు. సెక్టార్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించడానికి వైర్ లెస్ సెట్ లు అందిస్తామని తెలిపారు. సమావేశంలో ఏఆర్ఓలు భీమరాజు, ప్రదీప్ కుమార్, వెంకటలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓ హెచ్ డాక్టర్ ఆషా, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, సెక్టార్ అధికారులు, హెూం ఓటింగ్ బృందాలు, పోస్టల్ బ్యాలెట్ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీలోకి వలసలు



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల పట్టణ, రూరల్ గ్రామాలకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు గురువారం గురజాల నియోజక వర్గ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ల సమక్షంలో వైసీపి నాయకులు షేక్ సాధిక్, సయ్యద్ ఆరిఫ్ ల ఆధ్వర్యంలో వైసీపి పార్టీ లొకి చేరారు. సోనియోజక వర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై వారు వైసీపి లో చేరుతున్నట్టు తెలిపారు. పార్టీలొకి వచ్చినవారు విశ్వనాథ్ ( కమ్మ) బాల సుబ్రమణ్యం ( కమ్మ)సుబ్రహ్మణ్యం ( బిసి) ప్రభు ( ఎస్సి) అబ్దుల్లా ( ముస్లిం) సైదా (ముస్లిం) బాషా ( ముస్లిం) శివా రెడ్డి ( రెడ్డి) సాగర్ బాబు ( ఎస్సి) సర్ఫారాజ్ ( ముస్లిం) అంజి ( ఆర్య వైశ్య) ఏసుబు నాయక్ ( ఎస్టీ)జాన్ సైదా ( ముస్లిం) ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి గఫార్, పట్టణ అధ్యక్షుడు చింతా రామారావు, మున్సిపల్ ఛైర్మన్ సుబ్బారావు, మాజి ఛైర్మన్ యల్లా రావు, నియోజక వర్గ వైసిపి ప్రధాన కార్యదర్శి పవన్ రెడ్డి, పట్టణ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1050 మద్యం బాటిల్స్ పట్టివేత



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

మే 2 ం పిడుగురాళ్ల పట్టణ శివారులోని పల్నాడు బార్ అండ్ రెస్టారెంట్ వద్ద భారీగా మద్యం బాటిల్స్ ను అధికార్లు పట్టుకోవడం జరిగింది. అలానే పరిమితికి మించి తరలిస్తున్న 1050 క్వార్టర్ బాటిల్స్ ఉన్న మద్యం బాటిల్లను ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ , పిడుగురాళ్ల సేబ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారని తెలిసింది. సుమారు వాటి విలువ 2 లక్షల ఉంటుందన్న సేబ్ అధికారులు పేర్కొన్నారు. మద్యం బయటకు సరఫరా ఇస్తున్న పల్నాడు బార్ అండ్ రెస్టారెంట్ ని సేబ్ అధికారులు సిజ్ చేసారు. మద్యం తరలిస్తున్న కారును, ఇద్దరు వ్యక్తులను అధికారులు అదుపులోకీ తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కోడెలకు ఘన నివాళులు అర్పించిన అరవిందు బాబు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

ప్రజానాయకుడు నరసరావుపేట అభివృద్ధి ప్రధాత కోడెల శివప్రసాద్ లాంటి మనిషి మన మద్య లేకపోవడం అత్యంత బాధాకరమని టీడీపీ ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని కమ్మ హాస్టల్‌లోని కోడెల విగ్రహానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు.కోడెల లేని లోటు నియోజకవర్గంలో అన్ని విధాలుగా కనిపిస్తుందన్నారు.డాక్టరుగా వృత్తి జీవితం ప్రారంభించి తన సేవలను గుర్తించిఎన్టీఆర్ రాజకీయాల్లోకి ఆహ్వానించారన్నారు.నాటి నుండి నాలుగు దశాబ్దాల పాటు నియోజకవర్గ అభివృద్ధికి పడిన శ్రమ అనిర్వచనీయం అన్నారు.కోటప్పకొండ అభివృద్ధిలో కోడెల నిత్యం మన కళ్లముందు మెదులుతూనే ఉంటారన్నారు.కోడెల ఆశయాలకు అనుగుణంగా నడచుకుంటానని,అసలైన నివాళి అర్పిస్తానని డా అరవింద బాబు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద వృద్ధుల పడిగాపులు

- పింఛన్ డబ్బులు అకౌంట్ లో వేసామని చెప్తున్నా అధికారులు
- పింఛన్ సొమ్ము చేతికి అందక అవ్వతాతల ఇక్కట్లు





కారంపూడి, మేజర్‌న్యూస్

దేవుడు వరం ఇచ్చిన పూజారి కానుకరించలేదు అనే చందగా మారింది పింఛన్ దారుల పరిస్థితి. ఎన్నికల కోడ్ రావడంతో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారుల పరిస్థితి దయనియంగా మారిందని చెప్పవచ్చు. గతంలో పింఛన్లు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటవ తేదీనే కోడి కుయక ముందే పింఛన్ దారులకు పింఛన్ చేతికి అందేది. సర్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ పంపిణి చేయొద్దని ఎన్నికల కమిషన్ భావించడంతో పింఛన్ దారులకు సమస్యలు మొదలయ్యాయని చెప్పవచ్చు. ఇంటికి వచ్చి చేతికి అందే పింఛన్ గత నెల కార్యాలయలకు వెళ్ళి తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ నెలలో పింఛన్ దారుల సొమ్మును బ్యాంకు ఖాతాల ద్వారా వారి అకౌంట్ లో జమ చేయడం జరిగింది. వృధాప్య, వితంతు తదితర పింఛన్లు మాత్రమే బ్యాంకు అకౌంట్ లకు జమ చేశారు. వికలాంగులకు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి సచివాలయ సిబ్బందే పంపిణి చేయాలనీ అధికారులు నిర్ణయించారు. దీనితో వృధాప్య, వితంతు పింఛన్ పొందే లబ్ధిదారులు బ్యాంకుల వద్ద బారులు తిరి మండుతున్న ఎండలో సైతం బ్యాంకుల వద్ద చెట్ల కింద పడిగపులు కాస్తూ పింఛన్ సొమ్ము చేతికి అందుతుందా లేదా అని పింఛన్ సొమ్ము కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది. ఒకటవ తేదిన మేడే కావడంతో బ్యాంకులకు సైతం సెలవు కావడంతో రెండవ తేదీ కారంపూడి మండలంలో అన్ని బ్యాంకుల వద్ద అవ్వతాతలు బారులు తిరిన పరిస్థితి. కొంతమంది పింఛన్ దారులయితే తమ బ్యాంకు అకౌంట్ ను బ్యాంకు అధికారులు హోల్డ్ లో పెట్టారని ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని బోరున విలపిస్తున్నారు. మరికొన్ని బ్యాంకులు అయితే చిన్న చిన్న అమౌంట్ బ్యాంకులలో సైతం డ్రా చేసుకునే పరిస్థితి లేదని బ్యాంకు వారు ఏర్పాటు చేసిన సర్వీస్ సెంటర్ లకు వెళ్లాలని స్వయంగా బ్యాంకు అధికారులే చెప్తున్నారు. దీనితో బ్యాంకు సర్వీస్ పాయింట్ వద్ద కూడా పింఛన్ దారులు బారులు తిరిన పరిస్థితి కారంపూడిలో కనబడుతుంది. ఏది ఏమైనా నెల నెల ఒకటవ తేదీన ఇంటివద్ద అందుకునే పింఛన్ సొమ్ము ఎన్నికల పుణ్యమా అంటూ సచివాలయల చుట్టూ, బ్యాంకుల చుట్టూ పడిగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడిందని పింఛన్ దారులు వాపోతున్నారు.

## రెంటచింతల యూనియన్ బ్యాంక్ ఆవరణలో....



రెంటచింతల మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక యూనియన్ బ్యాంకులో పాలు గ్రామాలకు సంబంధించిన పింఛన్ల లబ్దిదారులు నగదుకోసం గురువారం వివిధ బ్యాంక్ ల ముందు భగభగ మండుతున్న ఎండలో సైతం పడిగాపులు కాశారు. మండలంలోని 11 గ్రామాలలో మొత్తం 5,433 మంది పింఛన్ లబ్దిదారులకు గురువారం వారివారి బ్యాంక్ ఖాతాలలో నగదు జమ చేయగా వారు నగదు తీసుకోవడానికి పడరానిపాట్లు పడ్డారు. బ్యాంక్ ఖాతాలు లేనివారు ఏమి చేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక యూనియన్ బ్యాంక్కు ఇంవేటర్ లేకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో అంధకారం(చీకటి)లో వృద్ధులు క్యూలైన్లో నిలబడలేక తీవ్ర అసౌకర్యానికి గురైయారు. బ్యాంక్ లో పింఛన్ లబ్దిదారులతో కిక్కిరిసిపోవడంతో లోపల ఉండలేక బయట మండుటెండలో నిలబడలేక దిక్కుతోచని స్థితిలో అల్లాడిపోయారు. మాకు ఈ పరిస్తితి కల్పించిన వారికి మా పాపం తగలకపోదా అంటూ శాపనర్థాలు పెట్టారు.

# కూటమిది కిచిడి మేనిఫెస్టో మంత్రి అంబటి





రాజుపాలెం, మేజర్‌న్యూస్

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, చేయగలిగినవే మా ట ఇస్తూ జగనన్న ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రజల్లో విశ్వసనీయత పెరిగిందని, కూటమి మేని ఫెస్టోను నమ్మే పరిస్థితులులేవని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు, నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. గురువారం రాజుపా లెం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుండి ఆయనకు విశేష స్పందన లభించింది. మహి ళలు భారీ సంఖ్యలో ఎదురేగి హారతులు ఇచ్చారు. డీజేలు, తీన్ మార్ లతో గ్రామాల్లో పండుగ వాతా వరణం నెలకొంది. పిల్లలు, మహిళలు, వృద్ధులు, యువకులు అంబటి రాంబాబు ప్రచారంలో పాల్గొన్నారు . ప్రచార రథం పై ప్రధాన వీధుల్లో కలియతిరిగారు. ముఖ్యమైన నేతలు, క్రియాశీల కార్యకర్తల నివాసాలకు వెళ్లారు రానున్న ఎన్నికలకు వారిని సమయత్తం చేశారు. గత పరిపాలనకు,ఈ 58 నెలల సుపరిపాలనను బేరీజు వేసుకొని మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలని వారిని చైత న్యం చేసారు.ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుట్రవల్లే ఈరోజు ఎంతో మంది వృద్ధులు పింఛన్ల కోసం బ్యాంకుల చుట్టూ ఎండలో తిరగలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వారందరి కష్టాలకు చంద్రబాబే కారణమని ఆరోపించారు. వాలంటీర్లు వ్యవస్థ పై దుర్మార్గంగా చేసిన ఆరోపణలే దీనికి నిదర్శనం అన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించే ముఖ్యమంత్రిగా చేస్తే మొదటి సంతకం వాలంటరీ వ్యవస్థ పైనే ఆయన పెడతారని గుర్తు చేశారు . పేదల ప్రభుత్వం వస్తే మళ్లీ ఒకటో తేదీనె మీ ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తామని వృద్ధులకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు.

**బత్తుల రామస్వామి కి నివాళులర్పించిన అంబటి**

బ్రాహ్మణపల్లి లో బిసి నాయకులు, మాజీ ఎంపీటీసీ బత్తుల రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి అంబటి రాంబాబు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యనిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత నిత్య ప్రోత్సహించారని గుర్తు చేశారు. నరసరావుపేట పార్లమెంటులో బీసీ సామాజిక వర్గానికి ఎంపీ సీటు కేటాయించి సరికొత్త చరిత్రను లిఖించాలని గుర్తు చేశారు. పార్లమెంట్ పరిధిలోని బీసీ లందరూ అనిల్ కుమార్ ను ఆదరించి అక్కడ ఆయనకు, నియోజవర్గంలో నాకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, పూర్వ వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కోడెల జయంతి వేడుకలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

స్వర్గీయ డా??కోడెల శివప్రసాద్ జయంతి వేడుకలను నరసరావుపేట పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం కోడెల శివప్రసాద్ చేసిన సేవలను ప్రజల ఎప్పటికీ మర్చిపోరున్నారు.నియోజకవర్గం కోసం నిరంతరం తపించిన కోడెల లాంటి నాయకుడు దూరం కావడం అత్యంత బాధాకరమన్నారు.నాలుగు దశాబ్దాల పాటు నీతి,నిజాయితీతో రాజకీయం చేసిన కోడెల శివప్రసాద్ రావు పై జగన్ రెడ్డి సోషల్ మీడియా మాఫియా చేసిన ఆరోపణలు దుర్మార్గం అన్నారు.పులిలా బతికిన కోడెలను వేధించి,వెంటాడిన జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి కోడెలకు అసలైన నివాళి అర్పిద్దామని డా??చదలవాడ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో భారీగా చేరిన చాకలి కుంట ప్రజలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

రొంపిచర్ల మండలం చాకలికుంట తాండాలో టీడీపీలో చేరిన వైసీపీ కుంటుంబాలు. అందరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డా??చదలవాడ అనంతరం ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న వలస చేరికలతో ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని మర్చిపోలేను అన్నారు. .రొంపిచర్ల మండలం చాకలికుంటతాండా నుండి వైసీపీ సానుభూతి పరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.అందరికీ డా??చదలవాడ అరవింద బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి అరాచకాలకు ఈ చేరికలు నిదర్శనం అని డా??చదలవాడ అన్నారు.పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి,అధికారంలో ఉండి కూడా కనీసం మేలు చేయని వ్యక్తితో ఎవరైనా ఎందుకు ఉంటారని వివరించారు.



# అడుగడుగునా పెరుగుతున్న టీడీపీకి ఆదరణ






నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట ప్రచారంలో భాగంగా టీ విత్ కార్యక్రమంలో ఆదిత్య కు అడుగడుగునా టిడిపికి ఆదరణ పెరుగుతుందని అన్నారు. తెలుగు వారిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలనే విజన్‌తో చంద్రబాబు అడుగులు వేస్తూ,మేనిఫెస్టో రూపొందించారన్నారు.కానీ జగన్ రెడ్డి మాత్రం బటన్ నొక్కుతా తన జేబులు నింపుకుంటా అనేలా మేనిఫెస్టో ప్రకటించాడని నరసరావుపేట ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా??చదలవాడ అరవి ంద బాబు కుమారుడు డా??ఆదిత్య అన్నారు.ఈ మేరకు మంగళవారం ఉదయం టీ విత్ ఆదిత్య కార్యక్రమంలో భాగంగా వందల మంది ఎన్డీఏ కార్యకర్తలతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో డా??ఆదిత్య పర్యటించారు. పర్యటనలో భాగంగా డా??కోడెల శివప్రసాద్ రావు జయంతి సందర్భం గా నివాళు లర్పించారు.ఎన్డీఏ ప్రకటించిన మేనిఫెస్టో చూసి ఇక్కడ గోపిరెడ్డికి,అక్కడ జగన్ రెడ్డికి గుండెల్లో గుణపం దిగినట్లైందన్నారు.ప్రజల నుండి వస్తున్న స్పందనే అందుకు ప్రత్యక్ష నిద ర్శనం అన్నారు.అరాచకం,విధ్వంసాలను నమ్ముకు న్న జగన్ రెడ్డిని గద్దె దించి,వైసీపీని భూ స్థాపితం చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నార న్నారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలో, మేనిఫెస్టోలో వందలాది హామీలిచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలందరికీ కుచ్చుటోపీ పెట్టాడన్నారు. మద్య నిషేధం పేరుతో మహిళల ఓట్లు వేయించుకుని కల్తీ మద్యం తెచ్చి పేదల ప్రాణాలు తీశాడన్నారు.లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ నింపుకున్నాడన్నారు.మరోవైపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తుల్ని కూడా దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నాడన్నారు. మహనీయుడు కోడెల శివప్రసాదరావు స్ఫూర్తితో నరసరావుపేటను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు డా??చదల వాడ అరవింద బాబు శ్రమిస్తున్నట్లు తెలిపారు. విధ్వంస పాలనను సాగనంపుదాం.. విజనరీ పాల న తెచ్చుకుందాం అన్నారు.సంపద సృష్టిం చడం చేతకాని జగన్ రెడ్డి సర్కార్‌ని సమాధి చేసి.. సంపద సృష్టి..ఆదాయం పంపిణీ నినాదం తో ముందుకు వెళ్తున్న చంద్రబాబును గెలిపిం చుకుందామన్నారు. చేతకాని పాలనతో అవస్థలు పడుతున్న నవ్యాంధ్రను పునర్నిర్మించు కుందాం.. అభివృద్ధి బాటలో నడిపించుకుందామని డా?? ఆదిత్య పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నన్ను నమ్మిన వారందరికీ అండగా ఉంటా: చదలవాడ





నరసరావుపేట, మేజర్‌న్యూస్

నన్ను నమ్మిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని చదలవాడ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా??చదలవాడ అరవింద బాబు స్పీడ్ పెంచారు.వరుస చేరికలు,వినూత్న ఎన్నికల ప్రచారంతో ప్రత్యర్థి గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు. గెలుపు పై సవాల్ చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం,నల్లగార్లపాడు గ్రామాల నుండి అధికార పార్టీకి చెందిన వైసీపీ కార్యకర్తలు,నాయకులు డా??చదలవాడ అరవింద బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.అందరికీ సాదరంగా ఆహ్వానించి.. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.జగన్ రెడ్డిని నమ్మిన ప్రతి ఒక్కరూ దగాకు గురయ్యారన్నారు.పదేళ్లుగా పార్టీ కోసం పని చేసిన వారిని జగన్ రెడ్డి నట్టేట ముంచాడన్నారు.నమ్మి ఓట్లేసిన రాష్ట్ర ప్రజానీకాన్ని అవస్థలపాలు చేశాడని మండిపడ్డారు.దగా చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని డా??చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండలం నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యం



రెంటచింతల, మేజర్‌న్యూస్

ఇది ప్రజల గళం నుంచి పుట్టిన ప్రజా మేనిఫెస్టో.. అందుకే ప్రజలందరూ కూటమి మేనిఫోస్టోను ఆదరిస్తున్నా రని మండల మాజీ ఉపాధ్యక్షులు గొంటు సుమంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఎంపీ లావు కృష్ణదేవరాయలు బృందం రెంటచింతల లోని రేగులమాన్యం, ఎర్రబాలెం, అంబేద్కర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమంత్ రెడ్డి మాట్లాడుతూ ...యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి వచ్చిన సమస్యలు, ప్రజాగళంలో చంద్రబాబు దృష్టికి వచ్చిన అంశాలు, జనవాణిలో వచ్చిన వినతులు, ప్రజల వద్ద నుంచి నేరుగా వాట్సాప్ నెంబర్ తో స్వీకరించిన 1లక్షా 30 వేల వినతుల ఆకాంక్షల నుంచి ఈ ప్రజా మేనిఫెస్టో ప్రజాగళంను రూపొందిం చారన్నారు.. అన్ని వర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి మేనిఫెస్టో ఉందని పేర్కొన్నారు. టీడీపీ సిద్ధాంతం ఒక్కటే రాష్ట్రంలో సంపద సృష్టించి రాష్ట్రనికి ఆదాయం అందించడమేనన్నారు.. ప్రజాగళం మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేస్తారన్నారు. కూటమి మేనిఫోస్టోలో అభివృద్ధి సంక్షేమం సమానంగా ఉంది. అనగారిన వర్గాలకు అండగా నిలిస్తూ సమాజిక అభ్యున్నతికి భరోసాను కల్పిస్తూ మేనిఫెస్టోను రూపొందించడం జరిందని తెలిపారు.. సంక్షేమం అని చెప్పి ఎస్టీ ఎస్సీసబ్ ప్లాన్, కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా వైసీపీ మోసం చేసిందని, కూటమి మేనిఫెస్టోలో బీసీలకు సాధికారత ఆర్థిక స్వావలంబన స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బీసీలు, ఎస్సీ,ఎస్టీలకు 50 సంవత్సరాలకే సామాజిక పింఛన్లు ఇస్తామని చేబితే వైసీపీ విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. కూటమి మేనిఫెస్టో అద్భుతంగా ఉందని మేథావులు మెచ్చుకుంటుంటే వైసీపీ నేతలకు కంటగింపుగా ఉందని విమర్శించారు.ఈ ప్రచారం లో ముళే రాజారెడ్డి.బోడపాటి రామకృష్ణ, రాజ్ కుమార్, లక్ష్మారెడ్డి. కాయితి రవి. బాలస్వామి. శౌరెడ్డి,ఈన్నారెడ్డి, దానయ్య, జానయ్య. మారాజు శ్రీను, నరమాల నరసింహారావు. శీల్వరాజు, అప్పయ్య సాగర్ బాబు, మామిడి సామేలు తదితరులున్నారు.

# పాలిచ్చే ఆవు కావాలా ఎగిరి తన్నే ఆంబోతు కావాలా?



మాచవరం, మేజర్‌న్యూస్

ఈ రాష్ట్ర ప్రజలకు పాలిచ్చే ఆవు కావాలా ఎగిరితన్నే ఆంబోతు కావాలా? తేల్చుకోవాలని గురజాల శాసనస భ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు . మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంను చేసుకుందామని,ఎన్నికల ప్రచారంలో భాగంగా మాచవరం మండలం రేగులగడ్డ, చెన్నై పాలెం, వేమవరం, మాచవరం, గంగిరెడ్డిపాలెం, గ్రామాల్లో విస్తృత ప్రచారం ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పాలిచ్చే ఆవు లాంటిదని ఆవుపాలతో వెన్న మజ్జిగ నెయ్యి తయారు చేసి పాలిచ్చే పిల్లవాడి నుండి పెరిగే పెద్ద వాళ్ల వరకు అందరికీ ఉపయోగకరమని ఇచ్చిన హామీలను నెరవేర్చని ఆంబోతు రంగులేసే చంద్రబాబు ప్రభుత్వం వస్తే ప్రజలకు కష్టాలే మిగులుతాయి అన్నారు. గతంలో తండావాసులకు ప్రతి పనికి ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగేవారని ప్రతి పనికి రోజులు తరబడి, కార్యాలయం చుట్టూ ప్రదర్శన చేసే వారిని కానీ నేటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని గ్రామ సచివాలయంలోని దరఖాస్తు చేసుకొని వాలంటరీ వ్యవస్థ ద్వారా లబ్ధి పొందారున్నారు. చంద్రబాబు నాయుడు వాలంటరీ వ్యవస్థను రద్దుచేసి అవ్వ తాతలకు పెన్షన్ సకాలంలో అందకుండా ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారన్నారు చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తారని ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చలేదని అటువంటి వ్యక్తికి తిరిగి మల్ల ఓటు వేస్తే ఈ రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోతుందని ఎమ్మెల్యే కాసు గుర్తు చేశారు జగన్ చెప్పిందే చేస్తాడు చేసేదే చెప్తాడు నూతనంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో కూడా అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా రూపొందించాలని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో నవరత్నాల పథకాల ద్వారా 99% హామీలు నెరవేర్చామని తమ ప్రభుత్వం ఏర్పడగానే తిరిగి కొత్త మేనిఫెస్టోను కూడా అమలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అడుగున ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ కు మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మే 13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని ఆయన జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం గా చేసుకోవాలని, మీ కుటుంబానికి మేలు జరిగితేనే ఓటు వేయమని జగన్మోహన్ రెడ్డి చెప్పటం జరిగింది ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశారని, జగన్ మేనిఫెస్టో అమలు చేసి ప్రజలకు నన్ను తుమ్మలచెరువు గేటు కూడా తాకరని ఒకరు అన్నారని, తుమ్మలచెరువు టోల్ గేటు నాకెందుకు జగన్, ప్రజల మీ ఆశీస్సులు ఉంటే ఢిల్లీ పార్లమెంటును లో అడుగు పెడతానని ఆయన అన్నారు. ఎరపతినేని శ్రీనివాసరావు తాడేపల్లి అసెంబ్లీ గేటు కూడా తాకలేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో , మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జడ్పిటిసి జై శివా యాదవ్, ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి జులుగు వెంకట నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్మెంబర్. జానీ, సర్పంచులు, అలవాల లక్ష్మీ స్వామి, జక్కుల వెంకాయమ్మ, మండ్ల మంగమ్మ రామకోటయ్య, వచ్చే రామిరెడ్డి, దొండేటి కృష్ణారెడ్డి, గాదా కనకా రెడ్డి పెరుగు రోసయ్య, రాగిడి నరేష్ ముండ్లపాటి మంగమ్మ పెద ఆంజనేయులు, సొసైటీ పర్సన్ ఇన్చార్జి అంబటి కోటయ్య, వైసీపీ ఇన్చార్జి ఆవుల నరసింహారెడ్డి, తిక్క నాగేశ్వరరావు, సింగడాలో ముక్కంటి ఉపసర్పంచులు దార్ల నరసింహ నరసింహారావు ముండ్లపాటి సుజాత చిన్న ఆంజనేయులు,ఎం పీటీసీలు, సిహెచ్ గురవయ్య మద్దు అనురాధ కృష్ణాంజనేయులు, కావాటి కిషోర్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపిరెడ్డిని గెలిపించుకుందాం: పంగులూరి

నరసరావుపేట, మేజర్‌న్యూస్



నరసరావుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని మూడవసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అని జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ పంగులూరి విజయకుమార్ అన్నరు. సందర్భంగా గురువారం విజయ్ కుమార్ మాట్లాడుతూ గోపి రెడ్డి రాజకీయాలలోకి వచ్చినప్పటి నుంచి నరసరావుపేట నియోజకవర్గంలో ఒక్క బాంబు పేలలేదు మరియు కార్యకర్తలు ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకోలేదు అలాగే వరిగడ్డ పాములు తగలబెట్టుకోలేదు పోలీసుల కాల్పులు జరగలేదు నరసరావుపేట ను బాంబులకోట నుంచి శాంతిపేటగా మార్చిన వ్యక్తి డాక్టర్ గోపి రెడ్డి . నరసరావుపేట నియోజకవర్గంలో ఏ ఒక్క దళితులపై కూడా అగ్రవర్ణాల వారు దాడులు చేసి ఉండలేదు నరసరావుపేట నియోజకవర్గంలో దళితులను అభివృద్ధి పదంలో నడుపుతూ రాజకీయాలంటే ఎలక్షన్ అప్పుడే గాని ఎలక్షన్ అయిపోయిన తర్వాత సంక్షేమ ఫలాలు పొందటానికి అర్హత ఉంటే శత్రువు ఇంటికి కూడా సంక్షేమ ఫలాలు అందించిన వ్యక్తి డాక్టర్ గోపి రెడ్డి. అని చెప్పవచ్చు ఒక డాక్టర్ గా వైద్యం అందించి ప్రజల మన్ననలు పొంది నరసరావుపేట ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎన్నుకోబడిన వ్యక్తి గోపి రెడ్డి , మూడవసారి కూడా గెలిపించి జగనన్న ప్రభుత్వంలో ఈ రాష్ట్ర మంత్రిగా చూడటానికి గోపి రెడ్డి ని గెలిపించవలసినదిగా నరసరావుపేట నియోజకవర్గ ప్రజలను ప్రార్థిస్తున్నట్లు పంగులూరి విజయకుమార్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, క్రైస్తవ పాస్టర్స్ ను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇచ్చినటువంటి ప్రభుత్వం వైయస్సార్ జగనన్న ప్రభుత్వం మరియు ఇంటి స్థలం లేని పేదలను గుర్తించి వారికి ఇంటి స్థలం కేటాయిచ్చి మరియు ఇంటి నిర్మాణం కూడా చేపట్టినటువంటి ఘనత జగనన్న ప్రభుత్వానికే చెల్లుతుందని తెలియపరిచారు.ఈ కార్యక్రమము నందు జంగాల నెహెమ్యా, కొర్నెపాటి బెన్ని ,దామవరపు నాగేశ్వరరావు, య రసా నీ సంపత్ తదితరులు పాల్గొనినారు.

## ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధి కి సహకరించండి

వినుకొండ, మేజర్‌న్యూస్



వినుకొండ నియో జకవర్గం లోని బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామం లో ఎన్ని కల ప్రచారం లో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ, ప్రజలను ఉద్దేశిం చి ప్రసంగించిన వినుకొండ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల శిల్ప కళాకారుడు కి జాతీయ మహానంది పురస్కారం

మాచర్ల, మేజర్‌న్యూస్





పలనాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన యువ కళాకారుడు శ్రీ లింగాల వీరేంద్ర చారి (DT S A) గారికి శిల్ప కళా విభాగం లో తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,తమిళ నాడు,కర్నాటక, ఒరిస్సా,మహారాష్ట్ర ఆధ్వర్యంలో త్యాగరాజ గాన సభ కళా వెంకట దీక్షితులు కళా వేదిక చిక్కడపల్లి ,హైదరాబాద్ లో జరిగిన తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలు -2024 లో భాగంగా జాతీయ మహానంది పురస్కారం తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆ సంస్థ ముఖ్య సలహాదారుడు అద్దంకి కృష్ణమాచా ర్యులు, తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ శ్రీ పోలోజు రాజ్ కుమార్ గారు,గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత శ్రీ వంగాల శాంతి కృష్ణ ఆచార్య గారు, తెలుగు వెలుగు జాతీ య కన్వీనర్ డా "వలబోజు మోహనరావు గారు, హైకోర్టు విశ్రా ంత న్యాయమూర్తి శ్రీ జస్టిస్ బెజ్జారం చంద్ర కుమా ర్ గారు ( ఉమ్మడి ఆంధ్రప్రదేశ్),సరస్వతి ఉపాసకులు దైవేజ్ఞ శర్మ గారు,మరియు సమాచార పౌర సంబంధాల శాఖ తెలంగాణ,శ్రీ కన్నెగంటి వెంకట రమణ గారిచే సత్కరించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కవులు,చిత్రకారులు, శిల్పులు,సామాజిక సేవకులు తదితరులు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరేంద్ర చారి గారిని వారి తల్లిదండ్రులు లింగాల వీర రాఘవ చారి - ఉమారాణి మాట్లాడుతూ మా కుమారుడు అవార్డు సాధిం చడం నాకు చాలా గర్వంగా ఉందని, భవిష్యత్తులో ఇలాంటి విజయా లు ఎన్నో సాధించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగులకు ఎన్ ఆర్ ఐల ఊరట




వినుకొండ, మేజర్‌న్యూస్: ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన 20 లక్షల కొలువుల హామీ మేరకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర యువతలో కనీసం లక్షమందికి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నారై తెలుగుదేశం ప్రతినిధులు అన్నారు.రాష్ట్రం లో ఎన్ రైజ్ పేరుతో ఏపీ లో ఊరూర ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు గురువారం అభ్యర్థి జివి ఆంజనేయులు ని కలిసి తమ సంగీభావం తెలియజేసారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలు పెంచి యూరప్,అమెరికా,గల్ఫ్ సహా వివిధ దేశాల్లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారు తెలిపారు.కొద్దిరోజులుగా రాష్ట్రంలో ఎన్‌రైజ్ ఏపీ పేరుతో ఊరూరా ప్రచారం నిర్వహిస్తోన్న ఎన్నారై టీడీపీ ప్రతినిధులు గురువారం వినుకొండ కూటమి అభ్యర్థిని కలిసి తమ సంగీభావం తెలిపారు.ఆ సందర్భంగా ఏపీ యువతకు లక్ష విదేశీ ఉద్యోగాలు కల్పిస్తాం టూ రూపొందించిన పోస్టర్లను జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.జీవీ మాత్తాడుతూ మంచి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రానికి,యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.ఇంతమంది ఎన్నారైలు ప్రచారానికి తరలిరావడం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు.ఈ రాష్ట్రంపై ప్రేమ,ఇక్కడి అధ్వాన పరిస్థితులపై కసితోనే వారంతా వస్తున్నారని స్పష్టం చేశారు.నిరుద్యోగ సమస్య కీలకాంశం కావడంతో విదేశాల్లోనూ తెలుగు యువతకు లక్ష ఉద్యోగాలు అనే సంకల్పం తీసుకున్నామ న్నారు.ఎన్నారైల్లో కనీసం 5 వేలమంది తమ సంస్థల్లో ఏడాది ఐదుగురికి చొప్పున ఐదేళ్ల కాలంలో 25మందికి ఉపాధి కల్పిస్తే సునాయాసనంగా లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలుగుతామని పేర్కొన్నారు.విదేశా ల్లో ఉపాధి కల్పనకు దోహదపడే విధంగా తెలుగుదేశం పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ చాలా కాలంగా నిర్వహిస్తోందని అన్నారు.

## జూలకంటికి మద్దతుగా మున్సిపల్ మాజీ చైర్మన్ పోలిశెట్టి విస్తృత ప్రచారం

మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.గురువారం ఆయన పట్టణంలోని 67, 68,83 బూతుల పరిధిలో ఉన్న వార్డులలో ఆ బూత్ ల ఇన్చార్జీలు మాచర్ల బాబు, బొల్లెద్దుల బాబు,కంభంపాటి దానం బాబు, నాగూర్ భాష మరియూ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి ప్రభుత్వం వస్తే ఇచ్చే పథకాల గురించి ఆయన ప్రతి ఇంటికి తెలియజేస్తూ కరపత్రాలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఓటర్లు వద్ద నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ముఖ్యంగా మహిళలు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ప్రయాణం, పెన్షన్లు 4వేలకు పెంచడం,ఐదు రూపాయలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ పథకాలపై మంచి స్పందన వస్తుందన్నారు. అదేవిధంగా టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి ఐటి కంపెనీలు వస్తాయన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందుతాయని ఆయన అన్నారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు నల్లబోయిన బాలశౌరి, కంభంపాటి దానం బాబు,మాచర్ల బాబు, బొల్లెద్దుల బాబు,వెంకట నర్సులు, బాలస్వామి,షేక్ నాగూర్ భాష, సావిటి ఆంజినేయులు, షేక్ రఫీ,వడ్డెం గుంట శివశంకర్, కంభంపాటి ఆశీర్వాదం, యేరువ సామ్రాజ్యం, రాయపాటి ఏసమ్మ,కోక దేవిడ్, షేక్ మస్తాన్,యరసాని కుమార్,భిక్షం బాబు,వేల్పుల ప్రేమ్ కుమార్, ఉప్పుతోళ్ల బుజ్జి, పొన్నూరి నాని తదితరులు పాల్గొన్నారు.

## తాను కూడా అభివృద్ధి వైపు పయనిస్తా...!!

**జొన్నలగడ్డ విజయ్‌కుమార్**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి స్థానికులై ఎమ్మెల్యేగా గెలిచిన వావిలాల గోపాల కృష్ణయ్య, యర్రం వెంకటేశ్వరరెడ్డి, కోడెల శివప్రసాద్‌ల వలే తాను కూడా అభవృద్ధి వైపు పయనిస్తానని జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సత్తెనపల్లి తాలూకా సెంటర్ లో ఎన్నికల ప్రచార ఆటోకు జెండా ఊపి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు పక్క జిల్లాల నుంచి నాయకులు సత్తెనపల్లి కి వలస వస్తూ ఇక్కడ పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. గెలిస్తే ఇదేళ్లు అభవృద్ధి మరిచి దోచుకోవటం దాచుకోవటం చేస్తున్నారని, ఓడిపోతే ఇటువైపు చూడటం లేదని తెలిపారు. నేను పక్కా లోకల్ నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు తదితర వర్గాల సమస్యలు తెలుసన్నారు. ప్రజా సేవకై తొలి అడుగు వేశానని స్థానికుడైన తనకు విజ్ఞులైన ఓటర్లు, ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు యువత మద్దతు తెలిపి ఏవీఎం బ్యాలెట్ ఆరోవ నెంబర్ లో కోటు గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానని చెప్పారు. తొలుత ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహంకాళి వెంకట్రావ్, అనుమాలు ఏడుకొండలు, జిల్లెల పాల్ రాజ్, శ్రీనివాసరావు, దుగ్గి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## వైసిపి పార్టీలోకి భారీ చేరికలు



వినుకొండ మేజర్‌న్యూస్:నియోజకవర్గంలోని ఈపూరుమండలం కొచ్చెర్ల గ్రామం నుండి 05 కుటుంబాలు,శావల్యాపురం మండలం శావల్యాపురం గ్రామం నుండి 25 కుటుంబాలు,వేల్పూరు గ్రామం నుండి 5 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ని వీడి గురువారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే బొల్లా బ్రాహ్మనాయుడు పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ముఖ్యమంత్రి ఈ 5 సంవత్సరాలలో అందించిన సంక్షేమ%శీ%,చేసిన అభివృద్ధి మరియు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చూసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు.నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలిపారు.

## "కోడెల"కు నివాళులర్పించిన "కన్నా"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, రఘురరామ్ నగర్ ప్రజావేదిక నందు నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు, పల్నాడు అభివృద్ధి ప్రదాత డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బొల్లా ఆపు నీ డొల్ల పనులు

**మీడియా సమావేశంలో జమియా, షమీంఖాన్, ఆయుబుఖాన్‌లు**



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమియా మసీదు కమిటీ సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబుఖాన్‌లు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపట్నంలో జమీయా మసీదుకు చెందిన కమిటీ మసీదు షాపుల నిర్మాణం కొరకు చందాలు వసూలు చేసుకుంటూ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వద్దకు వెళ్లగా, చందా ఇస్తానని చెప్పి అప్పటికే బొల్లా ఆఫీసులో వేచి ఉన్న వైయస్సార్ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడైన సయ్యద్ నూరుద్దీన్ తో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆ ప్రెస్ మీట్ లో రాజకీయాలకు సంబంధం లేని మసీదు కమిటీ వారిని మాయమాటలతో కూర్చోబెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అంటూ చెబుతూ కమిటీ వారు కూడా మాకు మద్దతు తెలిపారని చెప్పడం జరిగింది. అదంతా సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ ఉండటాన్ని మసీదు కమిటీ వారు ఖండించారు. మసీదుకు చందా ఇస్తాము రండి అంటూ కొంతమంది ముస్లిం సోదరులను బొల్లా వద్దకు తీసుకుపోయి మమ్మల్ని ఇలా చేయడం సరైన విధానం కాదు అని అన్నారు.

ఎవరికైనా నచ్చిన వారికి వారు ఓటు వేసుకుంటారు. అభ్యర్థుల్లో వ్యక్తిగతం బట్టి ఓటు వేసుకుంటారు. పలానా వ్యక్తికి ఓటు వేయండి అని మేము చెప్పలేదు.ఈ రకంగా మా ప్రమేయం లేకుండా మమ్మల్ని వాడుకోవటం వైయస్సార్ నాయకులు నీచత్వానికి నిదర్శనం అని అన్నారు.వైయస్సార్ పార్టీ నాయ కులు చీప్ ట్రిక్స్ గురించి అందరికీ తెలిసిందే అని,ఈ విధంగా చందాల పేర్లు చెబుతూ కమిటీ వారిని ఇరికించడం తగదన్నారు.

సయ్యద్ నూరిద్దును అనే అతను అవగాహన లేకుండా మాట్లాడుతూ ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించాలనుకోవడం వారి అవివేకమని రాష్ట్ర ముస్లింలు ఇప్పటికే రాష్ట్ర అభివృద్ధి కోసం ముస్లింల అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, అలాగే వినుకొండ నియోజకవర్గంలో బొల్లా బ్రహ్మ నాయుడుని ముస్లింలు నమ్మే పరిస్థితి లేదని జీవీ ఆంజనేయులు విజయంలో మేము సైతం అంటున్నారని తెలిసి తెలిసి వైసీపీ నాయకులు ఇంతటి నీచనికి వడి కట్టారని ఇంతకుముందు కూడా ఇలాంటి అబద్ధపు ప్రచారం చేస్తే తగిన గుణపాఠం చెప్పామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు వాటర్ ప్లాంట్ మస్తాన్వలి, మేరుగు కాలేషా, లారీ మెకానిక్ వలి మేస్త్రి, హుస్సేన్ గార్లతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి అండగా నిలవండి


**కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పిఆర్కె తల్లి రాములమ్మ, సోదరి నాగమణి**





కారంపూడి మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధిని అమలైన సంక్షేమ పథ కాలను చూసి ఎన్నికలలో జగనన్నను ఆశీర్వా దించి ప్రజలు అండగా నిలవాలని మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణరెడ్డి తల్లి రాములమ్మ, సోదరి నాగమణిలు ఓటర్లను కోరారు. గురువారం మాచర్ల నియోజకవర్గ పరిధిలోని కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో వారు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరిగే సర్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పిన్నెల్లి. రామకృష్ణరెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ను ప్రతిఒక్కరు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు ఎన్నికల ప్రచారంలో కోరారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చడమే కాకుండా అన్ని రకాలుగా గ్రామాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ బీ.సి నేస్తం, కాపు నేస్తాం, పేదలకు సంక్షేమ ఫలాలు తదితర పథకాల ద్వారా అగ్రవర్ణాలలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇళ్ల పట్టాలు డ్వాక్రా రుణమాఫీ, వంటి కార్యక్రమలు చేపట్టారని మళ్ళీ ప్రతిఒక్క పేదవానికి సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్నను మరలా ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, మాజీ ఎంపీపి పంగుళూరి. చిన్నవెంకటనర్సయ్య, జడ్పీటీసీ షఫీ, మాజీ సర్పంచ్ రామదేని. అంజయ్య, పాతూరి. రామిరెడ్డి, సర్పంచ్ కొండలు, వైసీపీ నాయకులు లాజర్, కాట. శ్రీను, ఓగురి. రామయ్య, మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ము. చంద్రశేఖర్, మండల వైసీపీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం, కారంపూడి మండల ఎన్నికల ఇంచార్జి దోర్నాల. సాంబిరెడ్డి, మిరియాల ఎంపీటీసీ కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్. మౌలాలి, దళిత నాయకులు కోట. రవికుమార్, పాలకీర్తి. నరేంద్ర, ఎంపీటీసీ శ్రీను, గుండెబోయిన శివ, పొందుగుల. శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ జక్కిరెడ్డి. నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, వేముల. లింగయ్య, మండల సచివాలయ కన్వీనర్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, కిల్లా. కాశీ, దొంత. అంజి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అధికార వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు



ఈపూరు మేజర్‌న్యూస్: మండలం లోని కొచ్చర్ల గ్రామం %ాజ% కాలనీ నుండి అధికార వై.సి.పి పార్టీని వీడి టీడీపీ లోకి 4 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లోకి గురువారం జెరినారు.వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి – జనసేన – బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలకంటికి మద్దతుగా మాజీ మున్సిపల్ చైర్మన్ పోలిశెట్టి విస్తృత ప్రచారం



మాచర్ల మేజర్న్యూస్ః మాచర్ల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మా నందరెడ్డికి మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం ఆయన పట్టణంలోని 67, 68,83 బూతుల పరిధిలో ఉన్న వార్డులలో ఆ బూత్ ల ఇన్చార్జీలు మాచర్ల బాబు, బొల్లెద్దుల బాబు,కంభంపాటి దానం బాబు, నాగూర్ భాష మరియూ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి ప్రభుత్వం వస్తే ఇచ్చే పథకాల గురించి ఆయన ప్రతి ఇంటికి తెలియజేస్తూ కరపత్రాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఓటర్లు వద్ద నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ముఖ్యంగా మహిళలు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ప్రయాణం, పెన్షన్లు 4వేలకు పెంచడం,ఐదు రూపాయలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ పదకాలపై మంచి స్పందన వస్తుందన్నారు. అదేవిధంగా టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రానికి ఐటి కంపెనీలు వస్తాయన్నారు. తద్వారా నిరుద్యోగులు ఉపాది కోసం వేరే రాష్ట్రాలు వెళ్లే అవసరం లేకుండా మన రాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందుతాయని ఆయన అన్నారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు నల్లబోయిన బాలశౌరి, కంభంపాటి దానం బాబు,మాచర్ల బాబు, బొల్లెద్దుల బాబు,వెంకట నర్సులు, బాలస్వామి,షేక్ నాగూర్ భాష, సావిటి ఆంజినేయులు, షేక్ రఫీ,వడ్డెంగుంట శివశంకర్, కంభంపాటి ఆశీర్వాదం, యేరువ సామ్రాజ్యం, రాయపాటి ఏసమ్మ,కోక డేవిడ్, షేక్ మస్తాన్,యరసాని కుమార్,భిక్షం బాబు,వేల్పుల ప్రేమ్ కుమార్, ఉప్పుతోళ్ల బుజ్జి, పొన్నూరి నాని తదితరులు పాల్గొన్నారు.

# కోడెల లేకపోవడం పార్టీకి పలనాడుకు తీరని లోటు



వినుకొండ మేజర్ న్యూస్:-కోడెల లేని లోటు పల్నాడుకు తీర్చలేనిదని వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవ్యాంధ్ర తొలి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు 76వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఆదేశానుసారం ఈ వేడుకలను జరిపారు. కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోడెల శివప్రసాదరావు సేవలను వారంతా కొనియాడారు. జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని పార్టీ కోసం ప్రాణత్యాగం కూడా చేశారని అన్నారు. అలాంటి నాయకుడు పల్నాడులో లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కోడెల అంటే మూడు అక్షరాల పదం కాదని,అదొక బ్రాండ్ అని కీర్తించారు. తెలుగు రాష్ట్రాల్లో కోడెల అభిమానులు చాలామంది ఉన్నారని, వారంతా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దిన ఘనత కూడా కోడెలకే దక్కిందన్నారు.

గతంలో పంచాయతీరాజ్, వైద్య, విద్య, ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖలను ఎంతో నిబద్ధతతో నిర్వర్తించి ఆ శాఖలకే వన్నె తెచ్చారని కొనియాడారు. అలాంటి నాయకుడు మనమధ్య లేకపోవడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన దగ్గర్నుంచి కోడెల శివప్రసాదరావు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని మీసాల మురళీకృష్ణ యాదవ్ అన్నారు. పల్నాడు, రాష్ట్రాభివృద్ధితో పాటు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. కోడెల చేసిన అభివృద్ధి ఎప్పటికీ చెరిగిపోదన్నారు.

# కొత్త మృత్యుంజయపురం గ్రామాలలో వైసిపి ఎన్నికల ప్రచారం



నూజండ్ల మేజర్న్యూస్: మండలంలోని పాత మృత్యుంజయపురం, కొత్త మృత్యుంజయపురం గ్రామాల నందు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని ప్రతి గడపకు వెళుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా బొల్లా బ్రహ్మానాయుడు చేసిన అభివృద్ధిని ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని వివరిస్తూ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బ్రహ్మానాయుడుని గెలిపించాలని, మే 13 తేదిన జరగబోయే ఎన్నికల్లో తమ అమూల్య మైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అభివృద్ధిని సహరించాలని కోరుతూ, ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అయిన మణికుమారి, గంగాధర్ వారితో పాటు



మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రూప్-2 మెయిన్స్ ఎ.పి. ప్రి హిస్టరీ

**1. నవీన రాతియుగపు కుండలకు సంబంధించిన వ్యాఖ్యానాలలో ఈ క్రిందిది నిజమైనది?**
ఎ. చేతులతో తయారుచేసిన కుండలు
బి. కుమ్మరి చక్రంతో చేసిన కుండలు
సి. నగిషీలతో చేసిన మృణ్మయ కుండలు
డి. అసలు కుండలనే ఉపయోగించలేదు.

**2. చరిత్రపూర్వ యుగం నుండి చరిత్ర యుగం వరకు కొనసాగింపుగా ఆదిమానవుడు వాడిన చేతి పని ముట్లు, ఆనవాళ్ళు లభించిన ఏకైక ప్రదేశం ఏది? (ఆంధ్రాలో)**
ఎ. నాగార్జున కొండ బి. ఉట్నూరు
సి. పెదబంకూరు డి. పిక్లీ హాల్

**3. నవీన రాతియుగపు ఉన్నతమైన సాంఘిక, సాంస్కృతిక జీవనానికి దర్పణం పట్టేది?**
ఎ. రాతి పెయింటింగ్‌లు
బి. అందంగా అలంకరింపబడిన కుండలు
సి. టెర్రకోట మట్టితో చేసిన అలంకరణ వస్తువులు
డి. పైవన్నీ

**4. మెగా లిత్ అనే పదానికి అర్థం?**
ఎ. సమాధులు బి. నిర్మాణాలు
సి. చనిపోయిన వారిని తగులబెట్టడం
డి. మరణించిన వారి వస్తువులపై కట్టిన కట్టడం

**5. 8 కాళ్ళతో చేసిన ఒక మట్టి జంతువు పొట్టలో చనిపోయిన వ్యక్తిని ఉంచి సమాధి చేయటాన్ని ఏమంటారు?**
ఎ. మెన్‌హిర్ బి. డొలమెన్
సి. సిస్ట్ డి. సోర్కఫోగస్

**6. ఆరుకాళ్ళతో మట్టితో చేయబడిన గొర్రె ఆకారం కలిగిన పొట్టలో చనిపోయిన మనిషిని పెట్టి సమాధి చేయబడిన ప్రదేశం ఏది?**
ఎ. నాగార్జున కొండ బి. జగ్గయ్యపేట
సి. శంఖవరం డి. ఉట్నూరు.

**7. మెగా లితిక్ పీరియడ్ కి చెందిన రాతి సమాధుల్లో బయల్పడిన కుండలకు సంబంధించి ఈ క్రింది వానిలో ఏది నిజం?**
ఎ. నల్లటి కుండలు మరియు గోధుమరంగు మట్టి పాత్రలు
బి. టెర్రకోట మట్టిపూసలు మరియు గవ్వలు చంద్రకాంతి శిలలు
సి. ఇనుముతో చేసిన వస్తువులు డి. పైవన్నీ

**8. మెగా లిథిక్ కల్చర్‌కి సంబంధించిన వ్యాఖ్యానాలలో ఈ క్రింది వానిలో ఒకటి నిజం కాదు?**
ఎ. రకరకాల ఆకృతులలో కుండలు ఉన్నాయి
బి. గోడలు బంకమన్నుతో చేయబడి ఉన్నాయి.
సి. ఇనుముతో కూడిన పరిజ్ఞానం ఉంది.
డి. చనిపోయిన వారి సమాధులలో పెంపుడు జంతువుల అస్థిపంజరాలు ఉన్నాయి.

**9. మెగా లిథిక్ కాలంనాటి లేదా బృహత్ శిలా యుగం కాలంనాటి వ్యవసాయ పద్ధతులలో సూచన చేసే అంశం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. ఇనుప నాగళ్ళు , ఇనుప కొడవళ్ళను వాడడం
బి. పెంపుడు జంతువులను మచ్చిక చేసుకోవటం
సి. నదీ తీరాల వద్ద తమ నివాసాలను ఏర్పాటు చేసుకోవడం
డి. పైవన్నీ

**10. మెగా లితిక్ కల్చర్ లేదా బృహత్ శిలాయుగం కాలంనాటి నివాసాల నిర్మాణాలలో సరి కానిది గుర్తించండి?**
ఎ. ఒకే ప్రణాళికతో కూడిన అండాకారపు, వృత్తాకారపు, దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
బి. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు
సి. బంకమన్నుతో అలికిన అంతస్తుల ఇండ్లు
డి. కలప స్తంభాల మద్ధతుతో గడ్డితో నేసిన పూరి కప్పులు తో కూడిన ఇండ్లు.

**11. ఆంధ్రాలో నివసించిన పాత రాతియుగపు మానవుడు ఏ జాతికి చెందిన వాడు?**
ఎ. హోమోసేపియన్
బి. హోమో ఎరాక్టస్
సి. హోమోసేపియన్ సేపియన్
డి. నియార్తాండల్

**12. కృష్ణాజిల్లా ఉస్తపల్లి ఏ పాత రాతియుగపు పనిముట్లకు కేంద్రం?**
ఎ. రాతి ఈటెలు బి. చేతి గొడ్డళ్ళు
సి. రాతి పెచ్చులు డి. చెకుముకి రాళ్ళు

**13. యాగంటి సమీపాన జ్వాలాపురం ఏ పనిముట్లకి ఆయుధాలకి ప్రసిద్ధి?**
ఎ. ఎముకల పరిశ్రమ బి. చేతి గొడ్డల్ల పరిశ్రమ
సి. గోకుడు రాళ్ళ పరిశ్రమ
డి. రాతి పెచ్చుల పరిశ్రమ

**14. ఈ క్రింది వానిలో ఆషులియన్ పరిశ్రమకు చెందిన రాతి వస్తువులు ఏవి?**
ఎ. చేతి గొడ్డళ్ళు బి. విల్లు, బాణం
సి. రాతి మొనలు డి. ఒడిసె రాళ్ళు

**15. చరిత్రపూర్వయుగంలో ఆంధ్రాలో సంచరించిన మహా గౌళి ఏ కాలానికి చెందినది?**
ఎ. మెసోలితిక్ బి. మిసోజాయిక్
సి. చాల్కో లితిక్ డి. అప్పర్ పాలియో లిథిక్

**16. స్థూపాలకు ముందు ఆంధ్ర ఆదిమానవులు నిర్మించిన వాస్తు నిర్మాణాలు ?**
ఎ. విహారాలు బి. ఆరామాలు
సి. కైరన్లు డి. రాతి గుహలు

**17. నిప్పుని మండించిన బూడిద రాశులు బయల్పడిన ఆంధ్ర ప్రాంతం ఏది?**
ఎ. శంఖవరం బి. పాలువాయి
సి. హోలికల్ డి. కొత్తకల్లు

**18. ఈ క్రింది వానిలో పాత రాతియుగపు పనిముట్టు కానిది గుర్తించండి?**
ఎ. రాతిపెచ్చు బి. రాతి కొడవలి
సి. ఈటెమొన డి. స్ఫటిక శిల

**19. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఆర్కియాలజీ మ్యూజియం నెలకొన్న ప్రదేశం ఏది?**
ఎ. సింగరాయకొండ బి. కనపర్తి
సి. హనుమంతుని పాడు డి. త్రిపురాంతకం

**జవాబులు :**
1)ఎ, 2)ఎ, 3)డి, 4)ఎ, 5)డి, 6)సి, 7)ఎ, 8)డి, 9)డి, 10)సి, 11)ఎ, 12)బి, 13)ఎ, 14)ఎ, 15)బి, 16)సి, 17)డి, 18)బి, 19)బి

# ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీది.జీవీ





## బొల్లాపల్లి మండలంలో జీవీ ఆంజనేయులుకి విశేష స్పందన

వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ నియోజకవర్గం లోని నిరుద్యోగులకి ఏటా కనీసం 2 వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తానని నియోజక వర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు.ప్రభుత్వం ద్వారా కల్పించే ఉద్యోగాలకు ఇవి అదనం అన్న జీవీ వినుకొండలో ఏడాదికొసారి 20 కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ మేళాలతో యువతకు అండగా ఉంటామన్నారు. బొల్లాపల్లి మండలంలో పలుకూరు, పలుకురు తండా, రామాపురం, లక్ష్మీపురం తండా,సోమ్లావాగుతండా,బ్రిడ్జ తండా,గాటి తండా లలో ఆయన విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు.లక్ష్మీపురం తండాలో గిరిజనులు,సుగాలీలు సంప్రదాయ నృత్యాలతో ఆంజనేయులుకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ జగన్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల్ని మోసం చేశారన్నారు.చంద్రబాబు గతంలో 6.5 లక్షల ఉద్యోగాలు, 11 లక్షల మందికి రాయితీ రుణాలతో ఉపాధి కల్పించారన్నారు.నాడు తెలుగుదేశం ప్రభుత్వం లో 12 డీఎస్సీలు పెడితే జగన్ ఒక్క డీఎస్సీ పెట్టలేదన్నారు. ఈసారి మన ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చంద్రబాబునాయుడు 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నారని అన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు నెలకు 3 వేల చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు.తన బాధ్యతగా వినుకొండ నియోజకవర్గంలో సంవత్సరానికి 2 వేలమందికిపైగా ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసి ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా మంచినీళ్ల సరఫరా చేస్తామన్నారు.ఆడబిడ్డలంతా జులై 1 నుంచి పుట్టింటికి వెళ్లాలన్నా,అత్తగారి ఇంటికి వెళ్లాలన్న,కుమార్తె ఇంటికి పోవాలన్న ఆధార్ కార్డు పెట్టుకొని వెళ్తే జిల్లా మొత్తం ఉచితంగా బస్సు లో తిరిగి రావచ్చని అన్నారు.ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క మహిళకి వారి ఖాతాల్లో నెలకు 1500 జమ చేస్తామన్నారు.పిల్లలు చదువుకునేందుకు ఏటా 15 వేలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామన్నారు.రైతులకు యేటా 20 వేల ఆర్థికసాయం అందజేయనున్నటు ఆయన తెలిపారు.ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లా ఒక్కరికీ కూడా ఇల్లు గానీ మరుగుదొడ్డి గానీ ఇవ్వలేదన్నజీవీ,భుజాలు అరిగేలా వైసీపీ జెండా మోసిన కార్యకర్తలకు కూడా ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.పేదలకు సెంటు స్థలాల పేరిట బొల్లా దోచుకున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి,బొల్లా భవనాల్లో ఉంటే పేదవాడు ఏమో మరుగుదొడ్డి అంత సెంటు స్థలం ఇంట్లో ఉండాలా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం రాగానే పేదలకు 2 సెంట్ల స్థలం ఇచ్చి ప్రతి ఊరులో ఎన్టీఆర్ కాలనీ నిర్మిస్తామని,ఇల్లు లేని పేదలకు తామే నిర్మించి ఇస్తామన్నారు.వరికపూడిశెల ప్రాజెక్టుకు లావు శ్రీకృష్ణదేవరాయలు అనుమతులు తీసుకొచ్చారని, అలాంటి మంచి వ్యక్తిని ఆదరించాలన్నారు.ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు,ఎంపీగా పోటీ చేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలుకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించి,ఎమ్మెల్యే బొల్లాని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్వజనుల సంక్షేమమే ధ్యేయంగా

### కూటమి మేనిఫెస్టో సూపర్ సిక్స్ సూపర్ హిట్..!!

### మాజీ మంత్రి "కన్నా" స్పష్టం

సత్తెనపల్లి, ప్రతినిధి, మేజర్‌న్యూస్: "సర్వజనుల సంక్షేమమే ధ్యేయంగా.... కూటమి మేనిఫెస్టో సూపర్ సిక్స్ సూపర్ హిట్...ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు....గ్రామాల అభివృద్ధి కూటమి యొక్క లక్ష్యం గా ముందుకు సాగుతున్నామని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పాకాల పాడు గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి, తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని "కన్నా"అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపింది పిన్నెల్లి



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి కురి సాయి మార్కొండ రెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నడిచామన్నారు. రెంటచింతల మండ లంలో 166 కోట్ల 25 లక్షలు అభివృద్ధి చేశారు. జగనన్న అమ్మఒడి 5718మంది 26 కోట్ల 29 లక్షలు జగనన్న వసతి దీవెన 2309 కింద 4 కోట్ల 38 లక్షలు జగనన్న విద్యా దీవెన 2788 10 కోట్ల 17 లక్షలు,వైయస్ఆర్ రైతు భరోసా 8817 38 కోట్ల 00 లక్షలు వైయస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు 2603 75 లక్షలు వైయస్ఆర్ ఉచిత పంట భీమా 4466 2 కోట్ల 05 లక్షలు రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ 18 12 వేలు, వై యస్ ఆర్ సున్నా వడ్డీ 10161, 1 కోటి 80 లక్షలు, వైయస్ఆర్ పెన్షన్ కానుక 7802 మంది, 76 కోట్ల 96 లక్షలు, వైయస్ఆర్ చేయూత 2747 12 కోట్ల 27 లక్షలు,వైయస్ఆర్ ఆసరా 7151 27 కోట్ల 88 లక్షలు, వై యస్ ఆర్ భీమా 122 1 కోటి 94 లక్షలు, వై యస్ ఆర్ కాపు నేస్తం 155 61 లక్షలు, వై యస్ ఆర్ నేతన్న నేస్తం 1 24 వేలు, జగనన్న చేదోడు 283 61 లక్షలు, వైయస్ ఆర్ వాహన మిత్ర 249 69 లక్షలు,డా. వై యస్ ఆర్ ఆరోగ్య ఆసరా 1350, 95 లక్షలు అగ్రిగోల్డ్ 30, అర్చక/ఇమాం/మౌజం/పాస్టర్ లకు ఆర్థిక సహాయం 32 1.5 లక్షలు, తెల్లకార్డు దారులకు కోవిడ్ బాధితులకు ప్రత్యేక సహాయం 12397, 1 కోటి 26 లక్షలు వై యస్ ఆర్ ఇ బి సి నేస్తం 1155 3 కోట్ల 06 లక్షలు, డా. వై యస్ ఆర్ ఆరోగ్య శ్రీ 2498, 9 కోట్ల 76 లక్షలు, జగనన్న తోడు 1200 1 కోటి 54 లక్షలు,జగనన్న గోరుముద్ద 2605 2 కోట్ల 93 లక్షలు, వై యస్ ఆర్ సంపూర్ణ పోషణ 3604 6 కోట్ల 53 లక్షలు,జగనన్న విద్యా కానుక 2510 4 కోట్ల 81 లక్షలు,ఇండ్ల స్తలములు 5928కోట్ల 11 లక్షలు,హౌసింగ్ 167 74 లక్షలు, వై యస్ ఆర్ కంటి వెలుగు 424 79 లక్షలు, నాన్ డీబీటి కింద 11102 మందికి 22 కోట్ల 81 లక్షలు ,డీబీటి కింద 72852, 143 కోట్ల 44 లక్షలు మొత్తం 83 954 లబ్దిదారులకు 166 కోట్ల 25 లక్షలు అభివృద్ధి చేశారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి అధికంగా తినిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, మిర్చి యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, పేర్ల ముత్తయ్య, గొల్లమరి శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఏరువ ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



